RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



11 మే 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:20 | సంచిక:294

# భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయ్: డొనాల్డ్ ట్రంప్



ఢిల్లీ, మే 10(భారత్ సమాచార్) భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. 'భారత్, పాక్‌లు పూర్తి, తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని' ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ మంతనాల తర్వాత కాల్పుల విరమణకు ఇరుదేశాలు ఒప్పుకున్నాయని ట్రంప్ ప్రకటించారు. తక్షణ, సంపూర్ణ కాల్పుల విరమణకు భారత్ - పాక్ అంగీకారం తెలిపాయని చెప్పడానికి తాను సంతోషిస్తున్నట్లు వెల్లడించారు. కాల్పుల విరమణకు అంగీకరించినందుకు ఇరు దేశాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రశంసనీయంభారత్?-పాక్?లు తమ మధ్య పెరిగిన సంక్షోభాన్ని తగ్గించడానికి సరైన జ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించిన ఇరుదేశాల నాయకత్వాన్ని ట్రంప్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్? ట్రూత్? షోషల్?లో ఓ పోస్ట్ పెట్టారు. భారత్?-పాక్?ల మధ్య అమెరికా మధ్యవర్తిత్వం వహించింది. రాత్రిపూట సుదీర్ఘ చర్చల తర్వాత, ఇరుదేశాలు పూర్తి, తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని ప్రకటిస్తున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. కామన్? సెన్స్?, గొప్ప తెలివితేటలు ఉపయోగించినందుకు రెండు దేశాలకు అభినందనలు. ఈ విషయంలో మీ సహకారానికి ధన్యవాదాలు."తెలిపారు ఔను నిజమే!ట్రంప్ ప్రకటనను పాకిస్థాన్? ఉపప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్? దార్? కూడా నిర్ధరించారు.

"భారత్?, పాకిస్థాన్?లు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పాక్ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతపై రాజీపడకుండా, ఈ ప్రాంతంలో శాంతి, భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది."

- ఇషాక్? దార్?, పాకిస్థాన్? ఉపప్రధాని, విదేశాంగ మంత్రి

యుద్ధం ఆపేందుకు అమెరికా ప్రయత్నం!ట్రంప్ ప్రకటనకు ఒక రోజు ముందు వైట్?హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్? లీవిట్?, భారత్?-పాక్ ఉద్రిక్తతలను తగ్గించడానికి, అమెరికా చేస్తున్న ప్రయత్నాల గురించి తెలిపారు.

"భారత్?-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా విదేశాంగ కార్యదర్శి, జాతీయ భద్రతా సలహాదారు మార్క్ రూబియో రెండు దేశాల నాయకులతో చర్చలు జరుపుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ వీలైనంత త్వరగా దాయాదుల మధ్య ఉన్న వివాదాన్ని తగ్గించాలని కోరుకుంటున్నారు" అని కరోలిన్? లీవిట్ తెలిపారు.

'భారత్?-పాక్ మధ్య ఉన్న వివాదం (కశ్మీర్ సమస్య) చాలా పాతది. ట్రంప్ అధికారంలోకి రాకముందు నుంచి ఇది ఉంది. అందుకే దశాబ్దాలుగా ఆ రెండు దేశాల మధ్య నలుగుతున్న వివాదాన్ని ట్రంప్ అర్థం చేసుకున్నారు. ఆయనకు ఇరుదేశాల నేతలతో మంచి సంబంధాలు ఉన్నాయని' లీవిట్ అన్నారు.

ట్రంప్ చొరవ తీసుకున్నారు

భారత్?-పాక్ ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగతంగా ఇరుదేశాల నేతలను సంప్రదిస్తారా? అనే ప్రశ్నకు లీవిట్ తనదైన శైలితో సమాధానం ఇచ్చారు. 'అది ఎప్పుడు జరిగితే, అప్పుడు మేము కచ్చితంగా మీకు తెలియజేస్తాం' అని అన్నారు.

పాక్? రెచ్చగొట్టే చర్యలు

అంతకు మునందు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాకిస్థాన్ తీరును ఎండగట్టారు. భారత్?పై పాక్ చర్యలు చాలా తీవ్రతరంగా, రెచ్చగొట్టేవిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఆధారాలతో సహా బయటపెట్టారు.

# కాల్పుల విరమణ ప్రకటించిన భారత్- మే 12న పాక్‌తో చర్చలు

## భారత విదేశాంగ శాఖ కార్యదర్శి, విక్రమ్ మిస్రి



ఢిల్లీ, మే 10(భారత్ సమాచార్) భారత్, పాకిస్థాన్? మధ్య పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. ఇరుదేశాలు శనివారం రోజు పరస్పరం చర్చించుకొని దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ చర్చల కోసం మధ్యాహ్నం 3.35 గంటలకు పాకిస్థాన్? డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) నుంచి భారత డీజీఎంఓకు ఫోన్ కాల్ వచ్చింది. కాల్పుల విరమణ అంశంపై ఇద్దరూ చర్చించుకున్నారు.

"భారత్, పాకిస్థాన్? డీజీఎంఓల స్థాయిలో కాల్పుల విరమణ గురించి చర్చలు జరిగాయి. ఇరుపక్షాలు భూమి, గాలి, సముద్రంలో కాల్పుల విరమణ పాటించాలనినిర్ణయించుకున్నాయి. శనివారం సాయంత్రం 5 గంటల నుంచే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కాల్పుల విరమణకు సంబంధించి ఇరుదేశాలు నిర్దిష్ట నిబంధనలను నిర్దేశించుకున్నాయి. భారత్, పాక్ డీజీఎంఓలు మళ్లీ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు సంప్రదింపులు జరుపుతారు"

- విక్రమ్ మిస్రి, భారత విదేశాంగ శాఖ కార్యదర్శి

సైనిక చర్యలు ఆపాలని నిర్ణయించాం

"కాల్పుల విరమణ అంశంపై ఇవాళ భారత్, పాకిస్థాన్?లు ఒక అవగాహనకు వచ్చాయి. ఇరుదేశాలు కాల్పులు, సైనిక చర్యలను ఆపాలని నిర్ణయించాయి. భారత్ మొదటి నుంచీ ఉగ్రవాదంపై పోరు సలుపుతోంది. ఇకపైనా అదే విధానాన్ని కొనసాగిస్తుంది"

- ఎస్.జైశంకర్, భారత విదేశాంగ శాఖ మంత్రి,ట్రంప్ ప్రకటన చేసిన కాసేపటికే

"మేం మధ్యవర్తిత్వం వహించాం. భారత్, పాకిస్థాన్?లు పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. మా ప్రయత్నం ఫలించింది. భారత్, పాకిస్థాన్?లకు అభినందనలు" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. ఆయన ఈ ప్రకటన చేసిన కాసేపటికే కాల్పుల విరమణను ధ్రువీకరిస్తూ భారత విదేశాంగ శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడం గమనార్హం. అయితే కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలను భారత్, పాక్‌లు సొంతంగా నిర్వహించుకున్నాయని భారత అధికార వర్గాలు చెప్పడం గమనార్హం.

కాల్పుల విరమణకు అంగీకరించాం: పాకిస్థాన్?

"పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్?లు అంగీకరించాయి. మేం సదా శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇచ్చాం. అయితే పాకిస్థాన్? సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీపడం" అని పాకిస్థాన్? డిప్యూటీ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దర్ వెల్లడించారు.

తటస్థ వేదికలో చర్చలు: మార్కో రూబియో"భారత్, పాకిస్థాన్?లు పూర్తిస్థాయి తక్షణ కాల్పుల విరమణపై సయోధ్యను కుదుర్చుకున్నాయి. ఇరుదేశాలు వివిధ అంశాలపై ఏదైనా ఒక తటస్థ వేదికలో చర్చలు జరిపేందుకు అంగీకారం తెలిపాయి. శాంతి మార్గం దిశగా భారత ప్రధాని మోదీ, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్‌లు నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం. అది వారి రాజనీతిజ్ఞతకు అద్దంపడుతుంది" అని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో కొనియాడారు.

"భారత్, పాక్ మధ్య సయోధ్యను కుదిర్చేందుకు అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, నేను కలిసి గత 48 గంటల్లో ఎంతో మంది భారత్, పాక్ అధికారులతో చర్చించాం. భారత ప్రధాని మోదీ, పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్, భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, భారత ఎన్ఎస్ఏ అజిత్ ధోబాల్?, పాకిస్థాన్? ఎన్ఎస్ఏ ఆసిమ్ మాలిక్‌లతో మాట్లాడాం. మా ప్రయత్నం ఫలించి కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే చెప్పాయి" అని రూబియో తెలిపారు.

# సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు

## ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయనున్న సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ మల్టిపర్పస్ ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళికలు రూపొందించుకున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి 7.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమన్నారు.

శనివారం రోజున నీటిపారుదల శాఖా కేంద్ర కార్యాలయం జలసౌధలో ఆ రెండు ప్రాజెక్టుల పురోగతి పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

(రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్%ఉ%ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నీటిపారుదల శాఖా సలహాదయూ అదిత్యా దాస్ నాథ్,ఇ. ఎన్.సి అనిల్ కుమార్,సి.ఇ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతరామ ప్రాజెక్టు కు గత ప్రభుత్వ హయాంలో నీటి కేటాయింపులు సాధించ లేక పోయిందని ఆయన తెలిపారు.

కేవలం 16 నెలల వ్యవధిలో కాంగ్రెస్ ప్రభుత్వం సి.డబ్ల్యూ.సి ని ఒప్పించి 67 టి.యం.సి ల నీటిని కేటాయించుకున్నట్లు ఆయన వెల్లడించారు

ప్రాజెక్టు పురోగతి పై ఆయన స్పందిస్తూ ఇప్పటికే మూడు పంప్ హౌజ్ ల నిర్మాణం పూర్తి కావడంతో పాటు నాలుగో పంప్ హౌజ్ నిర్మాణ దశలో ఉందన్నారు.మొత్తం మీద ఇప్పటికీ 97 శాతం పనులు పూర్తి అయినట్లు ఆయన వెల్లడించారు.

పాలేరు లింక్ కెనాల్,సత్తుపల్లి ట్రంక్ కెనాల్,ఎన్కురు లింక్ కెనాల్లు పురోగతిలో ఉన్నయని,భూసేకరణను పూర్తి చేయడంతో పాటు టన్నెల్ నిర్మణాలకు సంబంధించిన పర్యావరణ అనుమతులు త్వరితగతిన పొందేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన తెలిపారు.

అయితే అదే సమయంలో పనులలో జరుగుతున్న జాప్యం పై ఆయన అధికారులను సూటిగా ప్రశ్నిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు

క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించాలని ఆయన అధికారులకు సూచించారు.

తదుపరి సమీక్షా సమావేశం నాటికి భూసేకరణ పురోగతితో పాటు చెల్లింపులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు

సీతమ్మ సాగర్ మల్టిపర్పస్ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.

ఈ ప్రాజెక్టు కు సంబంధించి కొన్ని పనులు అనుమతులు లేకుండానే ప్రారంభించినందుకు జాతీయ హరిత ట్రిబ్యూనల్ విధించిన 53.41 కోట్ల జరిమానాను రద్దు పరిచేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఇదే ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మిస్తున్న 282.8 మేఘా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన ప్రతిపాదనలు జెన్కో కు పంపించినట్లు ఆయన తెలిపారు

దుమ్ముగూడెం-పాలేరు మెయిన్ కెనాల్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని,అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకుని పనులలో వేగవంతం పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు.

ఇల్లేందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య ప్రతిపాదించిన ప్రతిపాదనలను పరిశీలనలోకి తీసుకుంటామన్నారు.సాధ్య సాధ్యాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# గ్రామ పటిష్టతను చక్కబెట్టే బాధ్యత పంచాయతీరాజ్ కార్యదర్శులది

## టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్









వార్తా 2 లో

ప్రజాబలం

11 మే 2025 ఆదివారం

# ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్‌అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహోర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947- 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది.

భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్‌ఓసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్ట్రన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది.ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమైనాయి. ఎల్‌ఓసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముంటుంది?భారత్‌లోని పలు నగరాల ఎయిర్ ఫోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది.లాహోర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయీ లాహోర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది. కశ్మీర్‌లో టూరిజం వ్యాప్తిచెందుతూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకుని, పాకిస్తానీయుల చర్యలపట్ల విసుగెత్తి భారత్‌లో ఉంటేనే తమకు మేలని కశ్మీర్ ప్రజలే కాకుండా పిఓకెలోని యువత కూడా భావిస్తున్నది. పాక్‌లోని బెలూచిస్తాన్, సింధు ప్రాంతాల ప్రజలు ఎందుకు పాకిస్తాన్‌పై తిరుగుబాటు బావుటా ఎగరేస్తున్నారో కశ్మీర్ ప్రజానీకం అవగతం చేసుకుంది.అభివృద్ధి బాటలో పయనిస్తున్న బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసి, ఎలా అరాచకాన్ని సృష్టిస్తున్నదో, పాక్ ప్రమేయంతో బంగ్లాదేశ్‌కు ఏ గతి పట్టిందో విదితమే. తాలిబాన్లతో అంటకాగిన పాకిస్తాన్‌కు ప్రస్తుతం అఫ్ఘానిస్తాన్ కు తీవ్రమైన శత్రుత్వం నెలకొంది. పాక్‌లో అంతర్యుద్ధం చెలరేగింది. పాక్‌లోని బలూచిస్తాన్, సింధ్‌లతో పాటు పాక్‌లోని పలు ప్రాంతాల ప్రజలు పాక్ పాలకులకు, సైన్యానికి వ్యతిరేకంగా తీవ్రమైన పోరు కొనసాగిస్తున్నారు. పాక్ పాలకులపై అక్కడి ప్రజలకు నమ్మకం లేదు. ప్రస్తుత భారత్- పాక్ సరిహద్దులు బాంబులతో దద్దరిల్లుతున్నాయి. పలుచోట్ల పాక్ ప్రతీకార దాడులకు తెగబడుతూ క్షిపణులను ప్రయోగిస్తున్నది. పాక్ క్షిపణులను భారత్ గగనతలంలోనే భస్మం చేస్తున్నది.

# గ్రామ పటిష్టతను చక్కబెట్టే బాధ్యత పంచాయతీరాజ్ కార్యదర్శులది

## టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ,ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం , తదితరులు పాల్గొన్నారు.

టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు బీజేపీ, బిఆర్ ఎస్ కలిసి కుట్ర పన్నుతున్నాయి

బీజేపీ, బిఆర్ఎస్ నేతలు AI టెక్నాలజీ వాడి ఉన్నవి లేనట్టుగా విష ప్రచారం చేస్తున్నారు

ఆర్థిక నిర్బంధమున్న ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకి అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

ప్రజాపాలన ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన బాధ్యత మీపై ఉంది

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన సాగించి మూడేళ్ల తర్వాత మళ్ళీ అధికారంలోకి వస్తామని ధీమాగా చెబుతున్నా

పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు 15 నెలల కాంగ్రెస్ పాలనకు బేరీజు వేయాల్సిన బాధ్యత మీపై ఉంది

దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా కుల సర్వే నిర్వహించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది

Oc సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాహుల్ గాంధీ అలోచన మేరకు కుల సర్వే నిర్వహించి చరిత్ర సృష్టించారు

బీసీ బిల్లు అసెంబ్లీలో పెట్టే అదృష్టం మంత్రి పొన్నం ప్రభాకర్ కి దక్కింది

తప్పులు చేయడం సహజం..తప్పులను సరిదిద్దుకునే అలవాటు మాకు ఉంది

పంచాయతీ కార్యదర్శుల సమస్య తీవ్రత అర్థం చేసుకోగలను

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉన్నతాధికారులు మినహాయించి కింది స్థాయి అధికారులను వేధింపులకు గురయ్యారు

బిఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నాయకులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురయ్యారు

పదేళ్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి రాజ్యాంగాన్ని తుంగలోపు తొక్కి కేసిఆర్ తుగ్లక్ పాలన సాగించారు

పదేళ్ల బిఆర్ఎస్ తుగ్లక్ పాలన నుంచి విముక్తి గావింపబడి ప్రజా పాలన సాధించుకున్నాం

గ్రామాలు పటిష్టంగా ఉంటేనే ఢిల్లీలోని( కేంద్రం) రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థంగా పనిచేస్తాయి

గ్రామ పటిష్టతను చక్కబెట్టే బాధ్యత పంచాయతీరాజ్ కార్యదర్శులది

పంచాయతీ కార్యదర్శుల డిమాండ్స్ ను సంబధిత మంత్రి సీతక్క అంగీకరించారు అంటే సాక్ష్యాత్తు సీఎం అంగీకరించనట్లె

పంచాయతీ కార్యదర్శుల న్యాయపరమైన డిమాండ్ల కోసం మంత్రి సీతక్క తో కలిసి సీఎం తో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తా

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి.

దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం

ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం

ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం

దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం







అమరావతి, మే 10 :- మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

పహల్గాంలో మారణకాండ సృష్టించారు

పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.

ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం

ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటీకీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు.

కాల్పుల విరమణ శుభపరిణామం

శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్-పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారు' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# నా జీతమంతా అనాధ పిల్లలకే

కాకినాడ, మే 10, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే నెల జీతాన్ని ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.పరిపాలనలో తనదైన ముద్ర వేసేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారు. ఓవైపు తనకు కేటాయించిన శాఖలపై నిత్యం సమీక్షలు చేస్తూ? అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పలువురికి సాయం చేస్తూ తనలోని ఉదారతను చాటుకుంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని అనాథ పిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా తన నెల వేతనాన్ని ఇచ్చేందుకు పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం అందించనున్నారు. మిగిలిన వేతనం కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నారు. ప్రతి నెలా వారి ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యత అని ఉద్ఘాటించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని చెప్పారు."పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఖర్చు చేయనున్నాం. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నగదును అందజేయగా? మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా అందజేయనున్నారు. ఇకపై ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

# అసమాన నృత్యకళాకారిణి

ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అనుకున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నృత్య కళాకారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబొమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంధ్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ప్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఝి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు.మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు. మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ప్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్స్‌లెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం. ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హోహ్హో నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను విననివారు తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతానే రూపం ఎస్వీ రంగారావుది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవపెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకేతర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవపెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తినుబండారాల గురించి వర్ణించినా, 'సరదా సరదా సిగరెట్టు' అని ధూమపానం అనర్థాల గురించి హెచ్చరించినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్త్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవపెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకుడు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందారు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరసయ్య, సుందరమ్మ దంపతులకు జన్మించారు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకాలలో నటించేవారు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతమై పోషిస్తూ పేరు తెచ్చుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్ళి, తను నాగిరెడ్డితో కలిసి అప్పుడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశారు. ఈయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించారు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్ర పాటలు తనే స్వయంగా పాడారు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టారు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడారు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు తదితరు లందరితో పనిచేశారు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రామయ్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడారు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండగొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందరో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారాలు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడుతున్నది పాత్రలేమో, పాత్రధారులేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది.ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది.ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలిగింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారాలను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలులో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించలేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు. ఆయన 78 సంవత్సరాల వయసులో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించారు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి సర్దేశాయి

ఒకవైపు నిరంతర పరిశోధనలు, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కృషి, పరిశోధనల ద్వారా పేటెంటు హక్కులు పొందడం, నిరంతర రచనా వ్యాసంగం, అనితర సాధ్యమైన ప్రతిభ ఒక్కరికే సొంతం. అవి సాధించిన వాడు తెలుగు వాడు కావడం గర్వకారణం. ఆయనే అచ్చ తెలుగు వాడైన సర్దేశాయి తిరుమల రావు. ఆయన జీవితం పలు ప్రత్యేకతల సమాహారం. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసేంత వరకూ సర్దేశాయి తిరుమలరావు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకపోవడం గమనార్హం. ఆయన పేరిట తైలసాంకేతిక రంగంలో పదకొండు పేటెంట్లు ఉండడం విశేషం. సంస్థ కేంద్ర ప్రభుత్వం యేటా ఉత్తమ పరిశోధనా సంస్థలకు ఇచ్చే బహుమతులలో ఐదు సార్లు బంగారు పతకాన్ని, పది సార్లు రజత కాంస్య పతకాలను గెలుచుకోవడం సామాన్యమైన విషయమేమీ కాదు. జాతీయ, విదేశీయ పత్రికలలో తైలసాంకేతికత మీద ఐదు వందలకు పైగా పరిశోధనా, సిద్ధాంత వ్యాసాలు ప్రాయడం ఆయనకే సుసాధ్యమైంది.సర్దేశాయి తిరుమల రావు ( నవంబర్ 28, 1928 – మే 11, 1994) వృత్తిరీత్యా తైల పరిశోధనా శాస్త్రవేత్త. ప్రవృత్తిరీత్యా సాహితీ విమర్శకుడు. ఆజన్మ బ్రహ్మచారి. కర్నూలు జిల్లా జోహార పురంలో పేద మధ్య బ్రాహ్మణ కుటుంబంలో కృష్ణవేణమ్మ, నరసింగరావు దంపతులకు 1928, నవంబర్ 28న జన్మించారు. ఆయన పూర్వీకుడు వెంకన్న పంతులు ఆదోని నవాబు దగ్గర మంత్రిగా పనిచేసి మంత్రాలయంలో రాఘవేంద్ర మఠం స్థాపనకు తోడ్పడిన వారు. ఆదోని, అనంతపురం లలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, అనంతపురం దత్త మండల కళాశాల, తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో చదివారు. 1954లో రాజస్థాన్ రాష్ట్రం పిలానికి చెందిన బిర్లా ఇన్స్టిట్యూట్‌నుండి ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారు. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ గావించారు. ఇదిలా ఉంటే ఆయన చేసిన సాహిత్య సేవ ఎనలేనిది. ప్రతి రచననూ విమర్శనాత్మక దృష్టితో చూసే వాడు. కన్యాశుల్క నాటక కళ, సాహిత్య తత్త్వము – శివభారత దర్శనము అనే పుస్తకాలను రాశారు. మాలపల్లి మీద రచన పూర్తి చేయకుండానే ఆయన 11, 1994లో కన్నుమూశారు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో ఉత్తమవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. ఆయన సాహిత్య కృషిని గుర్తించి శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శల మాత్రమే కాకుండా సృజనాత్మక రచనలు కొన్ని చేశారు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భానుమత్రము' అనే కథా ఉన్నాయి. ఆయన విషయ పరిజ్ఞానానికి, విమర్శనాదృష్టికి, అభిరుచికి అద్దం పట్టే కొన్ని చర్చలు ఇలా ఉన్నాయి.అంతేగాక భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఫ్లిట్స్,సైన్స్‌టుడే మొదలైన పత్రికలలో సాహిత్య, సాహిత్యేతర అంశాలపై ఎన్నో వ్యాసాలు, ఉత్తరాలు వ్రాశారు. చర్చలు చేశారు. అసలు పేరుతో పాటుగా 'తి', 'నిశ్శంకతిమ్మణ్ణ', 'పైథాగొరస్' మొదలైన తొమ్మిది కలంపేర్లతో రచనలు చేశారు. భారత,రామాయణ,భాగవతముల అద్వంతముల ఆంతర్యముబీ తిక్కన శ్రీపర్వములోని ఛందో వైవిధ్యములోని ఆంతర్యముబీ వేదవ్యాసుడు బ్రాహ్మణేతరుడా? కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా?బీ హిమబిందు – శేషేంద్ర జాలంబీ మినీకవిత – మార్క్సీ వ్యాఖ్యబీ తెలుగు మీద కన్నడ ప్రభావ మెంత? మాలపల్లి పై ఇన్సన్ ప్రభావం కలదా? లాంటి వ్యాసాలను వివిధ పత్రికలలో ప్రచురించారు. తెలుగు విశ్వ విద్యాలయం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో సర్దేశాయి తిరుమలరావు విమర్శ వ్యాసాలను విమర్శ – ప్రతివిమర్శ పేరుతో ప్రకటించింది. 1965 ప్రాంతం నుండి 1994లో కన్నుమూసేంత వరకూ భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో రాసిన వ్యాసాలను, లేఖలను, సాహితీ విమర్శలను సేకరించి జ్ఞానసింధు సర్దేశాయి తిరుమలరావు అనే పుస్తకంగా తీసుకొచ్చారు.

# తిరుమలలో అడగుడుగునా నిఘా

తిరుమల, మే 10,భారత్, పాక్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కలియుగ వైకుంఠ క్షేత్రం తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తిరుమల భద్రత దృష్ట్యా అణువణువు పర్యవేక్షిస్తున్నారు పోలీసు శాఖ. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక నేపథ్యంలో ఏరియా డామినేషన్ నిర్వహించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణంతో అప్రమత్తంగా ఉన్నామన్న పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ముఖ్యమైన ప్రాంతాల్లో తిరుమల ఒకటని, డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు తిరుమలలో ఏరియా డామినేషన్ గస్తీ నిర్వహించామన్నారు తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్. ఈ గస్తీ నిరంతరం కొనసాగిస్తా మన్నారు. ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్, పోలీసులతో కలిసి నాలుగు బృందాలుగా ఏర్పడి 138 మంది సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు అలిపిరి వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. భక్తులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కొండ కు అనుమతిస్తున్న భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంది.ఇక తిరుపతి విమానాశ్రయంలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఇండియా పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశంలోని విమానాశ్రయాల భద్రత పై కేంద్రం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తిరుపతి విమానాశ్రయం అధికారులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎయిర్పోర్ట్ భద్రత పై సమీక్ష చేశారు. ప్రతి ప్రయాణీకుడ్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలని ఆదేశించారు. అనుమానిత వస్తువులు, ప్రయాణీకుల లగేజ్ ని డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేసి అనుమతించాలని విమానాశ్రయ భద్రత సిబ్బందికి సూచించారు. సిఐఎస్ఎఫ్, ఆక్టోపస్, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొనగా ఈ మేరకు భద్రతా చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు

ఏరియా డామినేషన్?.

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శుక్రవారం తిరుమలలో ఏరియా డామినేషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 130 మంది ఆక్టోపస్, పోలీసు, నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం నాలుగు బృందాలుగా విడిపోయి పలు కార్యక్రమాలు చేపట్టారు.భారత్–పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా ఏరియా డామినేషన్ నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, బస్టాండ్ వంటి రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానాల భద్రతా వ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉందో చూడగలుగుకు ఒక హెచ్చరికలాగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్వామి వారి భక్తులకు భరోసాలాగా సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందులో ఆక్టోపస్, పోలీస్, టీటీడీ నిఘా మరియు భద్రత సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏరియా డామినేషన్ భద్రత సిబ్బంది నాలుగు గ్రూపులుగా విడిపోయి సీఆర్ఓ, ఆర్ టిసి బస్టాండ్, శ్రీవారి ఆలయం, నందకం పరిసర ప్రాంతాలు, ఎంబిసి మరియు శ్రీవారి మెట్టు తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## పదేళ్ల నుంచి టీటీడీ ఉచిత వివాహాలు

తిరుమల, మే 10, శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోవాలనుకుంటున్న వధూవరులకు శుభవార్త. శ్రీవారి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వధూవరులకు ఉచితంగా వివాహాలు జరిపిస్తుంది. తిరుమల పాప వినాశనం రోడ్డులోని కల్యాణ వేదికలో వివాహాలు జరిపిస్తున్నామని టీటీడీ తెలిపింది.పురోహితుడు, మంగళవాయిద్యాలతో పాటు పసుపు, కుంకుమ, కంకణాన్ని ఉచితంగా టీటీడీ అందిస్తుంది. అయితే, వివాహానికి కావాల్సిన సామాగ్రిని వధూవరులే తీసుకెళ్లాలి. వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి.. వారురాలేని పక్షంలో సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలని టీటీడీ పేర్కొంది. వివాహం అనంతరం రూ.300 ప్రత్యేక ప్రవేశం ద్వారా వధూవరులతో పాటు ఇరువురి తల్లిదండ్రులను కలిపి మొత్తం ఆరుగురిని ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆరు లడ్డూలను ఉచితంగా కౌంటర్లలో అందిస్తారు. అయితే, వధువుకు 18ఏళ్లు, వరుడికి 21ఏళ్లు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు, ప్రేమ వివాహాలు నిర్వహించబోమని టీటీడీ పేర్కొంది.

స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఇలా..

? వివాహం కోసం బిబిజాబ://బిబిటవలజీబబిష్మణినిజీఎ.జీజా.ఙనీల.తిని వెబ్ సైట్ ద్వారా స్లాట్ నమోదు చేసుకోవాలి.

? వధూవరులు తమ తల్లిదండ్రుల వివరాలతో పాటు ఆధార్ కార్డులను అప్ లోడ్ చేయాలి.

? బర్త్ సర్టిఫికెట్ లేదా పదో తరగతి మార్కుల జాబితా/టీసీ జతచేయాలి.

? వివాహ తేదీ, సమయాన్ని నిర్ణయించుకుని అప్ లోడ్ చేయాలి. ఆ తరువాత ధ్రువీకరణ పత్రం జారీ అవుతుంది.

? ఆ పత్రాన్ని తీసుకొని వివాహ సమయానికి 6గంటల ముందు తిరుమల కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో వివరాలను పరిశీలించుకోవాలి.

## ఆచితూచి దెబ్బ..

విజయవాడ, మే 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

## చర్చానీయంగా జగన్ కామెంట్స్



గుంటూరు, మే 10, ఎక్కడ ఉన్నా.. ఎవ్వర్నీ వదలబోం.. పార్టీ నాయకుల సమావేశంలో జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్న పోలీసుల పేర్లు రాసిపెట్టండి అని జగన్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది'మన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టం.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం' అని వైసీపీ చీఫ్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కామెంట్స్‌పై ఇప్పుడు ఏపీ పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.'కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు.. కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తా. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్నది దుర్మార్గం. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో.. రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.'ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను చూశాక నేను ఒకటే చెబుతున్నాను.. ఇప్పుడు బాధపడుతున్న కార్యకర్తలకు పూర్తి న్యాయం చేస్తాను. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే.. ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు' అని జగన్ వ్యాఖ్యానించారు'ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటారు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము' అని జగన్ స్పష్టం చేశారు.జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు.. అటు రాజకీయ నాయకుల్లో.. ఇటు పోలీసు వర్గాల్లో చర్చకు దారితీశాయి. గతంలో కూడా జగన్ కొందరు పోలీసు అధికారుల పేర్లు చెప్పిమరీ వార్నింగ్ ఇచ్చారు. కానీ.. నేరుగా పేర్లు రాసిపెట్టండి.. తర్వాత వాళ్ల సంగతి చెబుదాం అని ఎప్పుడూ అనలేదు. దీంతో పోలీసుల్లో జగన్ కామెంట్స్‌పై చర్చ జరుగుతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు దీనిపై చర్చించుకుంటున్నారు.జగన్ చేసిన ఈ కామెంట్స్ వైసీపీలో జోష్ నింపాయని.. ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. 'వాస్తవానికి క్షేత్ర స్థాయిలో మా పార్టీ కార్యకర్తలు, నాయకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామందిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ జగన్ దృష్టికి తీసుకెళ్లాం. వారికి మనం అండగా నిలుద్దామని జగన్ హామీ ఇచ్చారు'

## ఎన్టీఆర్ జిల్లాల్లో స్పోర్ట్స్ సిటీ

విజయవాడ, మే 10, విజయవాడ-గుంటూరు నగరాల మధ్య కృష్ణా నది తీరంలో 34వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న అమరావతి నగరంలో ఇక విజయవాడ పరిసర ప్రాంతాలు కూడా భాగం కానున్నాయి. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు ఎన్టీఆర్ జిల్లాలో రైతుల నుంచి భూముల్ని సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో ఇక ఎన్టీఆర్ జిల్లా కూడా భాగం కాబోతోంది. కృష్ణానదిలో ఉన్న లంక భూముల్ని స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరించాలని భావించిన ప్రభుత్వం తాజాగా ఆ ప్రతిపాదనలు ఉపసంహరించుకుని ఎన్టీఆర్ జిల్లాలో భూములను సమీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఒకవైపు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూనే.. పనులు వేగవంతం చేయాలని చూస్తోంది. ఈనెల 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. అటు తరువాత నిన్ననే క్యాబినెట్ సమావేశం జరిగింది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధానిని మున్ముందు కదిలించలేని పటిష్ట స్థితిలోకి చేర్చాలని నిర్ణయించారు. పార్లమెంట్లో గెజిట్ విడుదల చేసి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అమరావతి రాజధానికి అనుసంధానంగా అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని కూడా భావిస్తున్నారు. అందులో భాగంగా స్పోర్ట్స్ సిటీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదికి దగ్గరగా ఉన్న ఓ నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకురావాలని భావిస్తోందిఅమరావతిలో క్రీడా పరంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉంది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసి ప్రపంచంలోనే గుర్తింపు సాధించేలా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న త్రిలోచనాపురం, మూలపాడు, కోటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో భూములు సేకరించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నారు. అంతకుముందు కృష్ణా నదిలో ఉన్న చిన్నలంక, పెదలంక దీవులను సైతం అధికారులు పరిశీలించారు. అవి వరదలకు మునిగిపోయే అవకాశం ఉండడంతో వాటిని వద్దనుకున్నారు. వాటికి దగ్గరలో ఉన్న ఈ నాలుగు గ్రామాలను తాజాగా ఎంపిక చేశారు.మూలపాడు లో ఇప్పటికే రెండు క్రికెట్ మైదానాలు ఉన్నాయి. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచి అమరావతికి గ్రాండ్ ఎంట్రన్స్ ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. కృష్ణానది మీదుగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అందుకే ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడు లోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ఉంది. గురువారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పారు. త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ స్పోర్ట్స్ సిటీతోపాటుగా అక్కడే దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఈ నాలుగు గ్రామాలు ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. వాటిని అమరావతి పరిధిలోకి తేవాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందే ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే తాము అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ నాలుగు గ్రామాల ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చారు. స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అక్కడే ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండు వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని కూడా భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఎందుకుగాను అధ్యయనం కోసం ఇటీవల మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఓ టీం గుజరాత్ లోని అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించింది.విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూముల్ని కూడా రాజధానిలో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాను కూడా అమరావతి రాజధాని పరిధిలో కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతి నగరానికి కనెక్టివిటీ మొత్తం విజయవాడ మీదుగానే ఉంటుంది. హైదరాబాద్ నుంచి అమరావతి చేరుకోడానికి విజయవాడ వరకు ప్రయాణించాల్సి వస్తోంది.రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూముల్లో స్పోర్ట్స్‌సిటీ కోసం ప్రత్యేకంగా భూముల్ని కేటాయించే పరిస్థితులు లేకపోవడం ప్రత్యామ్నాయాల వైపు ప్రభుత్వం దృష్టి సారించింది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు కోసం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని త్రిలోచనాపురం, మూలపాడు, కొటికలపూడి, జమీమాచవరం గ్రామాలను అమరావతి పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాలోని నాలుగు గ్రామాలను కూడా రాజధాని పరిధిలోకి కలిపితే కనీసం 4వేల ఎకరాలు ప్రభుత్వానికి సమకూరుతాయి. ఈ గ్రామాలు ప్రస్తుతం సీఆర్డీఏ పరిధిలో ఉన్నాయి. అమరావతి ప్రాంతానికి సమీపంలో ఉండటంతో ఇప్పటికే ఈ భూములకు డిమాండ్ ఉంది. తాజాగా వీటిని రాజధాని పరిధిలోకి తీసుకురావాలని స్థానిక నేతలు ప్రయత్నిస్తున్నారు.అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీ కోసం ఈ భూములను వినియోగిస్తారు. ఇబ్రహీంపట్నం మండలం లోని కొటికలపూడి, మూలపాడు, త్రిలోచనపురం, కేతనకొండ గ్రామాలను ప్రాథమికంగా భూ సమీకరణలో తీసుకోవాలని భావిస్తున్నారు. ఈ గ్రామాల్లోని భూములను భూ సమీకరణలో ప్రభుత్వం తీసుకుని రాజధానిలో రైతులకు ఇచ్చిన ప్యాకేజీ ఇవ్వాలని భావిస్తున్నారు.భూ సమీకరణ కోసం రెవెన్యూ అధికారులు నాలుగు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. భూ సమీకరణ కింద భూములు ఇవ్వడానికి రైతుల నుంచి సానుకూల స్పంద వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. రైతులు తమకు ఇచ్చే ప్యాకేజీ గురించి వివరాలు కోరారు. మరో సమావేశంలో వీటిపై స్పష్టత ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, మూలపాడు, త్రిలోచనపురం, జమీమాచవరం ప్రాంతాలను గుర్తించారు. ఈ ప్రాంతాలన్నీ కృష్ణాతీరానికి సమీపంలో ఉండటం, ఇప్పటికే మూలపాడులో ఏసీఏ క్రికెట్ స్టేడియం ఉండటంతో ఈ ప్రాంతాలను అనువుగా భావిస్తున్నారు.మూలపాడు నుంచే కృష్ణానదిపై అమరావతికి ఐకానిక్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీఆర్డీఏ ఇప్పటికే నిర్ణయించింది.హైదరాబాద్ నుంచి వచ్చే వారికి అమరావతి వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం అవుతుంది. మూలపాడులో భూములు అందుబాటులో ఉండటంతో వాటి పక్కనే ఉన్న కొటికలపూడి, జమీమాచవరం, త్రిలోచనాపురం గ్రామాలను కూడా అనువైన ప్రాంతాలుగా నిర్ణయించారు.

అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు 5 వేల ఎకరాల వరకు అవసరం అవుతాయని సీఆర్డీఏ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మూలపాడులో క్రికెట్ స్టేడియం ఉంది.దీనిని ఏసీఏ నిర్వహిస్తోంది. ఈ ప్రాంతంలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. స్పోర్ట్స్ సిటీని తొలుత భవానీ ద్వీపానికి ఎగువ ఉన్న కృష్ణానది ద్వీప ప్రాంతాలైన చినలంక, పెదలంక గ్రామాలలో ఏర్పాటు చేయాలని భావించారు. ఈ భూములను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు.

కృష్ణానదిలో ఉండే లంక భూములు వరదల్లో మునిగిపోతుంటాయి. దీనికి తోడు కృష్ణా నదికి ఎగువ రిజర్వాయర్ల నిర్మాణం చేపడితే ఈ భూములపై ప్రభావం ఉంటుంది. దీంతో లంక భూముల్ని మినహాయించారు.

స్పోర్ట్స్ సిటీలో భాగంగా నాలుగు గ్రామాల్లో అనేక క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తారు. మూలపాడు గ్రామంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ యూనివర్శిటీలో అన్ని క్రీడలకు సంబంధించిన శిక్షణ, క్రీడా గ్రామాలు, కోచ్‌లు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా రంగానికి సంబంధించిన పరిశ్రమలు,ఇతర యూనిట్లు ఏర్పాటు చేస్తారు.

## జగన్ పార్టీలోకి ఉద్యోగ సంఘ నేతలు

విజయవాడ, మే 10,ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం ఒకటి చోటుచేసుకుంది. సార్వత్రిక ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఆ పార్టీకి భవిష్యత్తు లేదని భావించిన చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. చివరికి పార్టీలో ముఖ్య నేతలు కూడా తమ దారి తాము చూసుకుంటున్నారు. దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. మొన్న ఆ మధ్యన పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొందరు కాంగ్రెస్ నేతలు చేరుతారని ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. వైసిపి హయాంలో చాలామంది ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారు. వారంతా ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ఉద్యోగులు, పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఉద్యోగ సంఘం మాజీ నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బివి సుబ్బారావు, ఏపీ ఎన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయసింహారెడ్డి, కృష్ణ జిల్లా ఎన్జీవో సంఘం నాయకుడు తోట సీతారామాంజనేయులు, శ్రీకాకుళం జిల్లా మాజీ ఎన్జీవోస్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతం నుంచి ఈ నేతలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండేవారు. ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం.కూటమి ప్రభుత్వంప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయనందునే.. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఉద్యోగ సంఘం మాజీ నాయకులు తెలిపారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం జరగడం లేదని.. ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. ఉద్యోగులంతా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను తలచుకుంటున్నారని.. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పుకొచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు తాము కృషి చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఉద్యోగులు పడుతున్న సమస్యలు, ప్రభుత్వంపై ఉద్యోగ వర్గాల ఆలోచనల్లో వచ్చిన మార్పులను జగన్మోహన్ రెడ్డికి వారు వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని వారు చెప్పుకొచ్చారు.మరోవైపు జగన్మోహన్ రెడ్డిపాలనను ఉద్యోగ సంఘం మాజీ నేతలు ఆకాశానికి ఎత్తేశారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో గుప్తుల స్వర్ణ యుగాన్ని గుర్తుకు తెచ్చారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రపంచమంతా ఇబ్బంది పడిందని.. కానీ ఏపీలో జగన్ మాత్రం సంక్షేమ పథకాలను ఆపకుండా రాష్ట్ర ప్రజలను తన కుటుంబంలో కాపాడుకున్నారని గుర్తు చేశారు. ఓటమి ప్రభుత్వం లక్షన్నర కోట్లకు పైగా అప్పులు చేసినా.. ఆ డబ్బంతా ఎటు పోయిందో అర్థం కావడం లేదని అన్నారు. మోసపూరిత హామీలతోనే కూటమి అధికారంలోకి వచ్చిందని.. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని తేల్చి చెప్పారు.

## భారత్ రెండోసారి అణుపరీక్షలు నిర్వహించింది ఈరోజే

1998లో మే నెలలో భారతదేశం రెండో అణు పరీక్షలను రాజస్థాన్ లోని పోఖ్రాన్‌లో నిర్వహించింది. వీటినే పోఖ్రాన్-2 అంటారు. 1998లో మే 11న మూడు, మే 13న రెండు మొత్తం ఐదు అణు పరీక్షలను పరీక్షించారు. అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి. ఈ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌లుగా ప్రధానమంత్రికి శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించిన ఎపిజె అబ్దుల్ కలామ్, అణుశక్తి సంఘం మాజీ అధ్యక్షుడు ఆర్.చిదంబరం వ్యవహరించారు. పోఖ్రాన్-2కు మరోపేరు ఆపరేషన్ శక్తి. మే 11న జాతీయ సాంకేతిక దినంగా జరుపుకొంటారు.

## సైన్యానికి మద్దతుగా భారతం

హైదరాబాద్,మే 10, భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతల వేళ.. భారత సైన్యం చూపుతున్న ధైర్య సాహసాలు, జవాన్ల పరాక్రమాలను యావత్ దేశం కీర్తిస్తోంది. శత్రు దేశం గడ్డ మీదకు వెళ్లి మరీ మనోళ్లు చూపుతున్న సత్తాను కొనియాడుతోంది. భారత సైన్యం శక్తిని తట్టుకోలేక.. సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతున్న శత్రు మూకలను బోర్డర్‌లో నిలిపేస్తున్న జవాన్లు కోసం ప్రముఖులు ఉడతాభక్తిగా విరాళంగా అందిస్తున్నారు.భారత్- పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో శత్రుమూకల కుట్రలను భగ్నం చేస్తూ జాతి రక్షణ కోసం సరిహద్దుల్లో సైనికుల పోరాడుతున్నారు. ప్రతి భారతీయుడు గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా పడుకునేందుకు.. నిద్రాహారాలు మాని.. జాతి రక్షణే పరమావధిగా, ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటం చేస్తున్న జవాన్లకు దేశం మొత్తం మద్దతుగా నిలుస్తోంది. వారి కోసం పలు రంగాల్లోని ప్రముఖులు ఒక్కొక్కరుగా కదిలి వస్తున్నారు.పాక్ దుస్సాహసంపై వీరోచితంగా పోరాడుతన్న భారత సైన్యానికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కి తెలంగాణ ప్రజాప్రతినిధులందరూ ఒక నెల జీతాన్ని విరాళంగా అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా ఒక నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాలని కోరారు.భారత సైన్యానికి విరాళాల రూపంలో తమ వంతు సాయం చేసేందుకు సినీ నిర్మాత అల్లు అరవింద్ ముందుకు వచ్చారు. సింగిల్ మూవీ కలెక్షన్స్ నుంచి కొంత భాగాన్ని భారత సైనికులకు విరాళంగా ఇస్తున్నామని ప్రకటించారు. హీరో విజయ్ దేవరకొండ కూడా రాబోయే కొన్ని వారాల పాటు తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాల్లో వచ్చే లాభాల్లోని కొంత వాటాని భారత సైన్యానికి విరాళం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు మేడ్ ఫర్ ఇండియా అంటూ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు.అటు మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని ట్రక్ ఆపరేటర్లు, రవాణా సంఘాలు భారత సైన్యానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి 7.5 లక్షల ట్రక్కులను ఉచితంగా పంపడానికి ముందుకొచ్చాయి. ఈ మేరకు మధ్యప్రదేశ్ ట్రక్ ఆపరేటర్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదకి ఒక లేఖ రాసింది.

# సౌదీ అరేబియాలో ఘనంగా జరిగిన “ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు”

**“తెలుగు వారి ఆత్మగౌరవం”**
**తెలుగుజాతి ఐక్యతను ఆకాంక్షించిన తెలుగోడు !**
**తెలుగు వారి గోడు విని తీరాల్సిందే అని రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు !**
**మన, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కథా నాయకుడు, మహా నాయకుడు అయిన మన అన్న నందమూరి తారక రామారావు.**







ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ వేడుకలు సౌదీ అరేబియాలో “సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య”ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామారావు గారి తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్, ప్రముఖ సినీ నటి ప్రభ, నందమూరి బెనర్జీ, నందమూరి బిజిలి గారు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అతిథులను ఈ కార్యక్రమంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు కోనేరు ఉమా మహేశ్వరరావు, మరియు ఈవెంట్ చైర్ కందిబేడల వరప్రసాద్,మరియు “సౌది అరేబియ తెలుగు సమాఖ్య” కార్య వర్గ సభ్యులు మరియు ఇతర తెలుగు సంస్థలు సహాయ సహకారాలతో మరియు తదితరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ – మన అన్నగారి శతజయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రతి దేశంలో జరుపుకుంటున్నాం. రాజకీయ, సినీ రంగాల్లో చెరగని ముద్ర వేశారు అన్నగారు. మనకు రాముడు, కృష్ణుడు తెలుసు, అలాగే శరవన శకం తెలుసు, శాలివాహన రాజులు తెలుసు. ఆ తర్వాత తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకునేది, గుండెల్లో పెట్టుకునేది ఎన్టీఆర్ నే. ఆయన తన సినిమాల ద్వారా మంచి సందేశాన్ని సమాజానికి అందించారు. ఎన్టీఆర్ గారు సినిమాల్లో నటించేవారు అనేకన్నా జీవించారు అని చెప్పడం కరెక్ట్. రాజకీయాల్లో ఆయన ఏం చెప్పారో అదే చేశారు. ప్రజా నాయకుడిగా మనసులు గెల్చుకున్నారు. అన్నారు

నందమూరి బెనర్జీ మాట్లాడుతూ – ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సినీరంగంలో ఎన్టీఆర్ ఖ్యాతిని మరో నటుడు అందుకోలేరు. ఆయన తను నటించే పాత్రల్లో జీవించేవారు. ఆ క్యారెక్టర్స్ ను అర్థం చేసుకునేవారు. ఒక్కో సినిమాలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి కూడా ప్రేక్షకుల్ని మెప్పించారు. మరో నటుడికి సాధ్యం కాని ఎన్నో ఘనతలు ఎన్టీఆర్ వెండితెరపై సుసాధ్యం చేశారు. అన్నారు.

ప్రముఖ నటి ప్రభ మాట్లాడుతూ – ఎన్టీఆర్ హీరోయిన్ ను అయినంత మాత్రాన నాపై ఇంత ప్రేమ, గౌరవం చూపిస్తున్న ఎన్టీఆర్ అభిమానులు అందరికీ కృతజ్ఞతలు. టి.డి.జనార్ధన్ గారు నన్ను గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమానికి పిలిచారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా. ఎన్టీఆర్ గారి జీవితంలోని ఎన్నో విశేషాలతో తారకరామం అనే పుస్తకం రాయడం అభినందనీయం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రలతో ప్రేక్షకుల్లో మనసుల్లో చిరస్మరణీయులు అయ్యారు. ఆయన రాముడిగా, కృష్ణుడిగా, రావణాసురుడిగా, దుర్యోధనుడిగా..ఇలా ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో గుర్తుండిపోయారు. ఎన్టీఆర్ పిల్లలు కూడా ఆయన వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. పురంధేశ్వరి గారు ఢిల్లీ రాజకీయాల్లో గొప్ప స్థాయిలో ఉండటం మనందరికీ గర్వకారణం. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. అన్నారు.

ఎన్టీఆర్ తనయులు నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ – మా నందమూరి కుటుంబంపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కడుపు నిండిపోతోంది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఇతరులకు ధన్యవాదాలు. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను దేశదేశాల్లో ముందుండి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్‌కు కృతజ్ఞతలు. తెలుగు జాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అన్నట్లు మన తెలుగు వారు ఏ దేశంలో ఉన్నా మన తెలుగు తేజం, తెలుగు గౌరవం, ప్రత్యేకత చాటుకుంటాం. ఎన్టీఆర్ గారు నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రల్లో అద్వితీయ నటన చూపించారు. ఆయన తను పోషించి ప్రతి పాత్రకు ఒక డిక్షనరీగా మారారు. అన్నారు.

అలాంటి మహనీయుడు శ్రీ నందమూరి తారక రామా రావు గారి సినీ వజ్రోత్సవం ఖండ ఖండాంతరాలు దాటి సౌది అరేబియాలో నిర్వహించటం ఒక గొప్ప సంచలనం.

సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు శ్రీ కోనేరు ఉమా మహేశ్వర రావు గారి ఆధ్వర్యంలో, శ్రీ కందిబేడల వర ప్రసాద్ గారి శ్రీ కారం చుట్టిన ఈ కార్యక్రమానికి ఇతర కార్య వర్గ సభ్యులైన ,శ్రీ నాగ శేఖర్ చందగాని , శ్రీ శర్మ చివుకుల , శ్రీ. కె వి ఎన్ రాజు శ్రీ దిలీప్ నాట్యం , శ్రీ రోహిత్ నంద , శ్రీ కిషోర్ అద్దంకి , శ్రీ సలీంషేఖ్ ,శ్రీ హరి కిషన్ ,శ్రీ ఎన్ వి బి కె కిషోర్ , శ్రీ మాజీద్ శ్రీ పాపారావు జుజ్జవరపు, శ్రీ శివ సిరిగిన , శ్రీ శ్రీనివాస్ గుబ్బాల , శ్రీ మనోహర్ ప్రసాద్ , శ్రీ విజయ్ కుమార్ సుంకవల్లి శ్రీమతి అనిత చెందగాని, శ్రీమతి రాజ్యలక్ష్మి , శ్రీమతి భ్రమర , శ్రీమతి శారద ,శ్రీమతి కాశ్మీరా సహకారంతో జయప్రదంగా జరిగింది.

ఈ కార్యక్రమాన్ని %చీ=×% వింగ్ గ్లోబల్ నెట్వర్క్ వైస్ ఛైర్మన్ అశ్విన్ అట్లూరి పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లు జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిగా పాల్గొన్న వీక్షకులను అలరించాయి.

# 100 చోట్ల నేతల కరువు

కడప, మే 10, వైసిపి అధికారానికి దూరమైన తర్వాత పరిస్థితి మారిందా? ఇప్పుడే అసలు సిసలు కష్టాలు మొదలయ్యాయా? అధికారాన్ని అనుభవించిన వారు సైడ్ అవుతున్నారా? ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినవారు ముఖం చాటేయడానికి కారణాలేంటి? ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగమే వికటించిందా? దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసిపి నాయకత్వం లోటు కనిపిస్తోందా? ఆ ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. జగన్ రెండోసారి విజయం కోసం చాలా రకాలుగా ప్రయోగాలు చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100చోట్ల కొత్త అభ్యర్థులను ప్రకటించారు. కొందరిని పక్కన పడేయడం, వేరే జిల్లాల నేతలను తీసుకొచ్చి పోటీ చేయించడం వంటి ప్రయోగాలు చేశారు. ఒకటి కాదు రెండు కాదు వంద చోట్ల వరకు ఇదే పని జరిగింది. కానీ అన్నిచోట్ల వైసిపి అభ్యర్థులు ఓడిపోయారు. దీంతో పక్కకు తప్పించినవారు అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వెళున్నారు. కొత్తవారు సైతం తమకెందుకులే అంటూ ముఖం చాటేస్తున్నారు. ఐదేళ్లపాటు మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం సైడ్ అయిపోతున్నారు. దీంతో వైసిపి అంటే జగన్ మాత్రమే అన్నట్టు నియోజకవర్గాల్లో పరిస్థితి ఉంది. ఇది ఇలానే కొనసాగితే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వై నాట్ వన్ 175 అన్న నినాదంతో ఎన్నికల బరిలో దిగారు జగన్. వ్యతిరేకత ఉన్నచోట కొత్తవారిని ప్రయోగించారు. అయితే ఒక నియోజకవర్గంలో వ్యతిరేకత ఉన్నవారిని మరో నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు విజయనగరం జిల్లా రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులపై వ్యతిరేకత ఉంది. ఆయనను తీసుకొచ్చి విశాఖ జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిని చేశారు. పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబురావు తప్పించారు. ఆయనకు రాజ్యసభ పదవిని కట్టబెట్టారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో కంబాల జోగుల జాడలేదు. అలాగని గొల్ల బాబురావు సైతం పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చిన నేత లేరు.అయితే ఒకటి రెండు నియోజకవర్గాలే కాదు.. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో వైసీపీకి సరైన నాయకత్వం లేదు. ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగాలు వికటించి చాలామంది నేతలు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికలకు ముందు కొందరు పార్టీని వీడారు. ఎన్నికల తరువాత మరికొంతమంది పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎన్నికలకు ముందు పక్కకు తప్పించిన నేతలు అసంతృప్తితో ఉన్నారు. అప్పటి నుంచే వారు ప్రత్యర్థులతో చేతులు కలిపారు. అటువంటివారు వైసిపి క్యాడర్ను పట్టించుకునే స్థితిలో లేరు. పైగా తమ వెంట మెజారిటీ క్యాడర్ను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇలా ఎలా చూసుకున్నా వైసీపీకి ఇవి ఇబ్బందికర పరిణామాలే.2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ,22 పార్లమెంట్ స్థానాలతో అద్భుత విజయం సాధించింది వైసిపి.తాజా ఎన్నికల్లో అంతే సంచలనం సృష్టిస్తూ ఓటమి పాలైంది. పార్టీకి భవిష్యత్తు లేదనుకుంటున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. మరి కొందరు రాజకీయంగా సైలెంట్ అవుతున్నారు. కొత్తవారు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. గత ఐదేళ్లుగా ఇన్చార్జిలుగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చేశారు. ఈ ఐదేళు కష్టపడినా తమకు టిక్కెట్ దక్కుతుందన్న గ్యారెంటీ కూడా చాలామందిలో లేదు. అందుకే పార్టీ భారాన్ని మోసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.దీంతో వైసీపీకి నియోజకవర్గస్థాయిలో నాయకత్వ కొరత స్పష్టంగా కనిపిస్తోంది. మరి జగన్ ఎలా అధిగమిస్తారో చూడాలి.

# తిరుమలలో హై అలర్ట్..
# ఆక్టోపస్ ముమ్మర తనిఖీలు

తిరుమల భారత్-పాక్ ఉద్రిక్తతల నడుమ తిరుమలలో టీటీడీ శుక్రవారం హై అలర్ట్ ప్రకటించింది. తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు వివిధ ప్రాంతాలు, వాహనాలు, భక్తులు తిరిగే ప్రాంతాల్లో ఆక్టోపస్ బలగాలు, టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ, పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. భక్తులు అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది సూచించారు...

# రవీంద్రభారతిని ప్రారంభించింది ఈరోజే



హైద్రాబాదులో రవీంద్ర భారతి అంటే ఒక సాంస్కృతిక కళా భవనము.సైఫాబాద్ ప్రాంతంలో నిత్యమూ ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమము జరుగుతూ రద్దీగా ఉంటుంది. దీనిని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్నది.రవీంద్రనాథ్ ఠాగూర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో 1960, మార్చి 23వ తేదీన రవీంద్రభారతికి శంకుస్థాపన చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా రవీంద్రభారతి 1961, మే 11న ప్రారంభించబడింది. మంచి ప్లానింగ్, పార్కింగ్ సదుపాయాలు, చుట్టూ ప్రహరీలతో కట్టబడిన ఈ భవనము చూపులకు కనువిందు చేస్తూ ఉంటుంది. మొదట్లో ప్రభుత్వమే రవీంద్రభారతి నిర్వహణను చూసుకునేది. 1963లో స్వయంప్రతిపత్తి హోదా కల్పించడంతో 1989 వరకు మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో దీని నిర్వహణ కొనసాగింది. 1989 నుంచి రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖకు అప్పగించడంతో, ఆ శాఖ సంచాలకులే దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటున్నారు.

ఇది మొత్తం ఏ సి (సెంట్రల్ ఏయిర్ కండిషన్ సిస్టం) చేయబడిన ఆడిటోరియం.

స్టేజి ప్రక్కన కల గ్రీన్ రూమ్స్ అన్ని సదుపాయాలు కలిగి ఉంటాయి. క్షణాలలో స్టేజి అలంకరణ మార్పు చేస్తుంటారు.

అందమైన ఉద్యానవనములు, ఫౌంటెన్స్, చుట్టూ ఉన్నాయి. ఒకేసారిగా వెయ్యి మంది కూర్చుని చూసే వీలు కల అతి పెద్ద ఆడిటోరియం. సమావేశాలకోసం సమావేశ మందిరం ఉంది. దీనిలో 150మంది కూర్చోవచ్చు. సినిమా ప్రదర్శనల కోసం పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ ఏర్పాటుచేయబడింది. దీనిలో 112 సీట్లు ఉన్నాయి. రవీంద్రభారతి ప్రాంగణంలో ఘంటసాల కళా వేదిక ఉంది.

దీనిని రెండు అంతస్తులుగా నిర్మించారు.

ముందు వైపు హాలులో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహము ఉంది. దీని తలుపులు, ప్రక్క గోడలు అన్నిటికి నాణ్యమైన కలపను వాడారు

జానపద, గ్రామీణ, ఆదివాసీ, శాస్త్రీయ కళారూపాల ప్రదర్శకు దశాబ్దాలపాటు వేదికగా నిలవడంతోపాటు సంప్రదాయ నాటక ప్రదర్శనకు, ఆధునిక నాటక ప్రయోగానికి కేంద్రంగా నిలిచిన రవీంద్రభారతికి ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్ వారు 2017, ఏప్రిల్ 18న ఇంటాక్ వారసత్వ అవార్డును అందించారు.

# ప్రపంచానికి తెలిసొస్తున్న భారత్ సత్తా

అద్భుతం జరిగేటప్పుడు ఎవరూ గుర్తించలేరు, జరిగన తర్వాత ఎవరూ గుర్తించాల్సిన పని లేదు. ఇది ఇప్పుడు నరేంద్రమోదీకి సరిగ్గా సరిపోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు భారత్ వాయు రక్షణ, దాడి సామర్థ్యాలు ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా మార్చేశాయి. ఇదే నిదర్శనం ఆయన దూరదృష్టికి. ఆపరేషన్ సిందూర్ విజయం తర్వాత జరిగిన పరిణామాలు దేశం వాయు రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో మోదీ ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషికి నిదర్శనంగా ఉన్నాయి. భారత్ తన గగనతలాన్ని రక్షించుకోవడమే కాకుండా ప్రపంచ వేదికపై తన శక్తిని నిరూపించుకో గలిగింది. జాతీయ భద్రత పట్ల ప్రధానమంత్రి మోదీ అచంచలమైన నిబద్ధత ఎప్పటికప్పుడు రుజువు అవుతూనే ఉంది.:ఉగ్రమూకల భరతపట్టిన భారత్‌పై పాకిస్థాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్‌కు అలావాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్‌పై కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్థాన్ భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్‌ను దొంగ దెబ్బ తీసేందుకు అర్ధరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందన గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్ట్ చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ూ-400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న, నిన్న రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్థాన్‌కు భయాన్ని పరిచయం చేసింది. గత దశాబ్దంలో భారత్‌రక్షణ మౌలిక సదుపాయాలను వ్యూహాత్మకంగా మార్చడానికి ఆ నిబద్ధత దారితీసింది. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీ అత్యాధునిక సాంకేతికత, వ్యవస్థలలో పెట్టుబడులపై ఫోకస్ చేసారు. దీని వల్ల భారత్ తన గగనతలాన్ని కాపాడుకోవడంలో సొంత శక్తిపై ఆధారపడగలిగింది. దీని కోసం బలమైన, మల్టీ లేయర్ వాయు రక్షణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి పెట్టింది. ఏదైనా ముప్పుకు వేగంగా పసిగట్టి కచ్చితత్వంతో రియాక్ట్ అయ్యే వాయు రక్షణ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసింది.ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం సాధించిన విజయానికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఇటీవల ప్రారంభించిన క్షిపణి దాడులు సమర్థవంతంగా తిప్పికొట్టాయి మనై సేనలు. భారత సాయుధ దళాలను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడంలో మోదీ ప్రభుత్వం చూపిన దూరదృష్టి కారణంగా ఇది సాధ్యమైంది. పాకిస్తాన్ ప్రయోగించిన ప్రతి క్షిపణిని అడ్డగించిన విధానం మన వద్ద ఉన్న వ్యవస్థల సామర్థ్యాన్ని చెబుతోంది. వేగవంతమైన, సమన్వయంతో రియాక్ట్ అయిన విధానం భారత్‌లో బలపడిన వాయు రక్షణకు స్పష్టమైన సూచనగా చెప్పవచ్చు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఆధునీకరణపై దశాబ్ద కాలంగా చేసిన పెట్టుబడి ఫలితంగా ఇది సాధ్యమైంది. భారతదేశ భద్రత కోసం మోదీ ప్రభుత్వ దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంది. లేటెస్ట్ వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతికతలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టింది. భారతదేశ రక్షణను బలోపేతం చేసిన కీలక కొనుగోళ్లు పరిణామాలు ఇవే:ూ-400 ట్రయంఫ్ సిస్టమ్స్: ఈ అత్యాధునిక ూ-400 క్షిపణి వ్యవస్థల ఐదు స్క్వాడ్రన్‌ల ఒప్పందం 2018లో జరిగింది. ?35,000 కోట్లకు సంతకాలు జరిగాయి. ఇది ఇప్పుడు దేశ వాయు రక్షణ సామర్థ్యంలో గేమ్-ఛేంజర్‌గా నిలిచింది. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇప్పటికే మూడు స్క్వాడ్రన్లు పని చేస్తున్నాయి. అంటే భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన వైమానిక రక్షణ వ్యవస్థల్లో ఒకటిగా ఉంది.బరాక్-8 క్షిపణులు: 2017లో ఇజ్రాయెల్‌తో 2.5 బిలియన్ డాలర్లతో ఒప్పందం కుదిరింది. బరాక్-8 మధ్యస్థ-శ్రేణి ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను భటిండా వంటి కీలక ప్రదేశాల్లో ఉంచింది. ఈ క్షిపణులు భారతదేశ ఫ్రంట్‌లైన్ రక్షణలో కీలకమైన భాగంగా ఉన్నాయి. మోదీ ప్రభుత్వం స్వశక్తిపై దృష్టి పెట్టడం వల్ల ఆకాశ్ క్షిపణులు, ఆఖీఆూ-అభివృద్ధి చేసిన కౌంటర్-డ్రోన్ టెక్నాలజీలు వంటి స్వదేశీ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వ్యవస్థలు భారతదేశం తన భద్రతా అవసరాల కోసం విదేశీ వనరులపై ఆధారపడకుండా చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం రక్షణాత్మక బలం గురించి మాత్రమే కాదు. ఇది భారతదేశం శక్తి సామర్థ్యాలను కూడా ప్రదర్శించింది. మోదీ నాయకత్వంలో భారత్ బలీయమైన రక్షణ వ్యవస్థను నిర్మించుకోవడమే కాకుండా ఆపరేషన్ నిర్వహించడంలో చూపిన కచ్చితత్వం అందర్నీ ఆశ్చర్యపరిచింది. భారత్ అభివృద్ధి చేసిన సూసైడ్ డ్రోన్‌లు ఆపరేషన్‌ను విజయవంతం చేశాయి. ఇవి కీలకమైన లక్ష్యాలపై అనుకున్నట్టుగానే దాడులు చేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన హారప్ డ్రోన్‌లు, వంటి అధునాతన క్షిపణులతో కూడిన రాఫెల్ ఫైటర్ జెట్‌లను ఉపయోగంతో భారత్ దాడి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసింది. ఈ ఆధునిక ఆయుధాలు, దళాల వేగవంతమైన సమన్వయంతో కూడిన స్పందన ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపాయి. తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి సాటిలేని శక్తిసామర్థ్యాలతో మోదీ నాయకత్వంలో భారత్ సిద్ధంగా ఉంది అనే మెసేజ్ ప్రపంచానికి వెళ్లింది. జాతీయ భద్రతపై మోదీకి ఉన్న ఆలోచన స్వల్పకాలిక విజయాల గురించి కాదు; ఇది దీర్ఘకాలికంగా బలోపేతం కోసం, దానికి తగ్గ పునాది వేయడం గురించి. గత దశాబ్దంలో మోదీ ప్రభుత్వం పద్ధతి ప్రకారం బలమైన, సాంకేతికతతో నడిచే వైమానిక రక్షణ నెట్‌వర్క్ నిర్మించింది, ప్రమాదాన్ని ముందే పసిగట్టి భారత గగనతలానికి చేరుకునే లోపు గుర్తించడం, వాటిని టార్గెట్ చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది.ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక విజయం మాత్రమే కాదు , ఇది దేశ రక్షణ వ్యూహంలో ప్రధానమంత్రి మోదీ నింపిన మానసిక బలం, ఆలోచన విధానం. భారతదేశం ఇప్పుడు తన గగనతలాన్ని నిర్భయంగా కచ్చితత్వంతో నియంత్రించుకోగలదు. వచ్చే సవాళ్లు ఏవైనా ఉన్నా ఎదుర్కోవడానికి భారత్ కట్టుబడి ఉందని మోదీ ప్రభుత్వం నిరూపిం

## ఆ రెండు దేశాలకు బైకాట్...

న్యూఢిల్లీ, మే 10, (న్యూస్ పల్స్) పహల్గామ్ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కూడా చాలా దేశాలు మద్దతు పలికాయి. పాకిస్తాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద శిబిరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రశంసలు కురిపించాయి. అయితే టర్కీ, అజర్‌బైజాన్ మాత్రం.. పాకిస్తాన్‌కు బాసటగా నిలిచాయి. భారత్ చేపట్టిన చర్యలను ఖండించాయి. ఆ రెండు దేశాలు భారత్‌ను వ్యతిరేకిస్తూ.. అదే సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా అజర్‌బైజాన్, టర్కీలకు బిగ్ షాక్ తగిలిందిభారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం తలెత్తిన తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కీలక నిర్ణయాలకు తెర లేపాయి. పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలైన టర్కీ, అజర్‌బైజాన్‌లకు.. ఇప్పటి నుంచి కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ఆయా సంస్థలు కీలక ప్రకటన చేశాయి. అంతేకాకుండా ఈ రెండు దేశాలకు అనవసరంగా వెళ్లే వారు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని హితవు పలికాయి. ఒకవేళ భారతీయులు ఎవరైనా ఆ రెండు దేశాలకు వెళ్లాల్సి వస్తే అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటనల్లో చాలా అలర్ట్‌గా ఉండాలని సూచిస్తున్నాయి.ఫేమస్ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్' టర్కీ, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్తాన్‌లకు కొత్త బుకింగ్‌లను కొన్నిరోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించి కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ తాజాగా ఒక ప్రకటనను విడుదల చేశారు. అజర్‌బైజాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్ దేశాలకు అనవసరమైన ప్రయాణాలను ప్రస్తుతం విరమించుకోవాలని పేర్కొన్నారు.మరోవైపు ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అచ్చం ఇలాంటి సూచనలే చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, దాని తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు మరింత అలర్ట్‌గా ఉండాలని కోరింది. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని హితవు పలికింది. ఈ రెండు దేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకునే ముందే తాజా ట్రావెల్ అడ్వైజరీలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్ మై ట్రిప్ ఫౌండర్ నిషాంత్ ట్వీట్ చేశారు.అదే సమయంలో ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ రెండు దేశాలకు చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని ట్రావోమింట్ తేల్చి చెప్పింది. అయితే అత్యవసర పరిస్థితుల్లో మాత్రం ఎమర్జెన్సీ ఫ్లైట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.మరోవైపు.. పాకిస్తాన్‌తో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్‌లో కూడా పలు రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లపై తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ సహా సరిహద్దు రాష్ట్రాల్లోని హోటల్ బుకింగ్‌లను కస్టమర్లు భారీగా రద్దు చేసుకుంటున్నట్లు హోటల్ ప్రతినిధులు తెలిపారు. భద్రత దృష్ట్యా పర్యాటకులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించేందుకు భయపడుతుండటంతో బుకింగ్‌లు రద్దు అవుతున్నాయని పేర్కొంటున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ప్రయాణాలపై కూడా ప్రభావం చూపుతున్నాయని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలకు ట్రావెల్ సంస్థలు బుకింగ్‌లు నిలిపివేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.


## పాకిస్తాన్ ఆర్మీకి చుక్కలు చేపిస్తున్న బీఎల్ఏ

లాహోర్, మే 10, (న్యూస్ పల్స్) భారతదేశంతో తూర్పు సరిహద్దులో ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ ఇప్పుడు పశ్చిమ సరిహద్దులో కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బలూచిస్తాన్‌లో స్వాతంత్ర్యం కోరుతూ బలూచ్ తిరుగుబాటుదారులు పాకిస్తాన్ భద్రతా దళాలపై దాడులను ముమ్మరం చేశారు. బలూచిస్తాన్‌లోని ఐదు చోట్ల యోధులు పాకిస్తాన్ సైన్యంపై మెరుపు దాడి చేశారు. పాక్ ఆర్మీ స్థావరాలలో క్వెట్టా, ఉతల్, సోహ్‌బత్‌పూర్, పంజ్‌గుర్ ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం, కనీసం మూడు ప్రధాన సాయుధ బలూచ్ గ్రూపులు ప్రావిన్స్‌లోని అనేక ప్రాంతాలపై నియంత్రణను ప్రకటించుకున్నాయి. రెండు రోజులుగా బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ సైన్యం, తిరుగుబాటు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణల సందర్భంగా అనేక పేలుళ్లు, కాల్పుల సంఘటనలు సంభవించాయి. సోషల్ మీడియాలో షేర్ అవుతున్న చిత్రాలు, వీడియోలలో, పాకిస్తాన్ జాతీయ జెండాను తొలగించి, బలూచ్ జెండాను చాలా చోట్ల ఎగురవేశారు, బలూచ్ తిరుగుబాటుదారులు క్వెట్టాలో ఫైజాబాద్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేయగా, సిబిలోని ఆర్మీ క్యాంప్‌పై గ్రెనేడ్‌లతో దాడి చేశారు. గురువారం నాడు, క్వెట్టాలో నాలుగు వేర్వేరు ప్రదేశాలలో గుర్తు తెలియని సాయుధ దుండగులు దాడులు చేశారు.

బలూచిస్తాన్ స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 'రేడియో జ్రుంబేష్ ఇంగ్లీష్' ప్రకారం, బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ దళాలు, వారి మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుని కెచ్, మస్తుంగ్, కాచిలలో కనీసం ఆరు మెరుపు దాడులు నిర్వహించింది.

ఈ మేరకు బలూచ్ రచయిత మీర్ యార్ బలూచ్ సోషల్ మీడియా చీ ఖాతాలో పేర్కొన్నారు. బలూచ్ ప్రజలు ఇప్పుడు తమ సొంత జెండాలను ఎగురవేసి పాకిస్తాన్ జెండాలను తొలగిస్తున్నారన్నారు. ప్రపంచం తమ దౌత్య కార్యకలాపాలను పాకిస్తాన్ నుండి ఉపసంహరించుకుని స్వతంత్ర బలూచిస్తాన్‌కు తరలించాల్సిన సమయం ఆసన్నమైందని మీర్ యార్ బలూచ్ పేర్కొన్నారు.పాకిస్తాన్ ప్రభుత్వం, పాక్ సైన్యం బలూచిస్తాన్ పై నియంత్రణ కోల్పోతున్నాయని పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి షాహిద్ ఖాకాన్ అబ్బాసి చేసిన ప్రకటన తర్వాత ఈ దాడులు జరిగాయి. భద్రతా దళాలు లేకుండా సీనియర్ ప్రభుత్వ అధికారులు బలూచిస్తాన్‌లో ప్రయాణించలేరని కూడా ఆయన అన్నారు. ఇదిలావుంటే, కెచ్ జిల్లాలోని దష్టక్ ప్రాంతంలో బిఎల్ఎ ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్డ్ ఐఇడితో పాకిస్తాన్ సైన్యానికి చెందిన బాంబు నిర్వీర్యం బృందాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసి ఒక సైనికుడిని చంపారు.భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు పాకిస్తాన్ ప్రతిస్పందించడంలో బిజీగా ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ ఆపరేషన్ కింద, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం లక్ష్యంగా దాడులు నిర్వహించింది. అప్పటి నుండి, పాకిస్తాన్ అనేక డ్రోన్, రాకెట్ దాడులను విఫలం చేసింది.

## పాకిస్తాన్ లో భూకంపం




ఇస్లామాబాద్ భారత్ తో యుద్ధం వేళ పాక్ లో భూకంపం చోటుచేసుకుంది. రాత్రి 1.44 గంటలకు భూప్రకంపనలు సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. రిక్టర్ స్కేల్పై దీని తీవ్రత 4 మ్యాగ్నిట్యూడ్గా నమోదైనట్లు వెల్లడించింది. భూకంపం వల్ల ఏదైనా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందా? అన్నదానిపై సమాచారం తెలియాల్సి ఉంది. ఇక ఉగ్రవాదంపై భారత్ పోరాడుతుంటే దాడికి దిగిన పాక్పై ప్రకృతి కూడా కన్నెర్రజేస్తోందని నెటిజన్లు అంటున్నారు.??

## ఆపరేషన్ కగార్'కు తాత్కాలిక బ్రేక్

హైదరాబాద్, మే 10, తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా ఈ నిర్ణయం తీసుకుంది. మావోయిస్టుల కంచుకోటగా భావిస్తున్న కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్న అఖీఖఈ బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. తెలంగాణ సరిహద్దుల్లో వ్యూహాత్మకంగా మోహరించిన అఖీఖఈ కోబ్రా ప్రత్యేక దళాల జవాన్లు వెంటనే తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు అందాయి. దీంతో ములుగు జిల్లాలోని సున్నితమైన ప్రాంతాల నుంచి బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనడానికి హుటాహుటిన బయలుదేరుతున్నాయి.భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, దాదాపు 5 వేల మంది అఖీఖఈ జవాన్లను కర్రెగుట్టల నుంచి వెనక్కి రప్పిస్తున్నారు. ఈ బలగాలు రేపటి ఉదయానికల్లా అంతర్జాతీయ సరిహద్దుకు చేరుకోనున్నాయి. దేశ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మావోయిస్టులపై పోరాటం మాత్రం కొనసాగుతుంది. అక్కడ ఆఖీఉ, ూఈ, బస్తర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ యథావిధిగా కొనసాగనుంది. దాదాపు 20 రోజులుగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు హతమయ్యారు. ఏప్రిల్ 26న 38 మంది, మే 7న 22మందితో పాటు మరికొందరు మరణించారు. ఈ ఆపరేషన్‌లో నలుగురు పోలీసులు సైతం ప్రాణాలు కోల్పోయారు.ఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన మావోయిస్టులు ఆరు నెలల పాటు కాల్పుల విరమణనుప్రకటించారు.

## దేవరకొండ నుంచి జమ్మూకు...
## కుటుంబం కోసం నేను.. దేశం కోసం నా సోదరులు

మహబూబ్ నగర్, మే 10, ఇప్పటికి కూడా మన దేశంలో చాలా కుటుంబాలు తమ పిల్లలను ఆర్మీకి పంపాలంటే ఇష్టపడరు. నిత్యం ప్రమాదాలతో చెలగాటం వద్దు అనుకుంటారు. ఉన్నంత కాలం బిడ్డలు తమ కళ్ల ముందే ఉంటే చాలనుకుంటారు. మరి అందరూ అలా ఆలోచిస్తే దేశ భద్రత ఎలా.. ఈ రోజు.. ఈ క్షణం మన ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం సరిహద్దులో ఉన్న సైనికులు.. వారిని దేశ రక్షణ విధులకు పంపిన కుటుంబాల త్యాగం.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వల్ల భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డలకు వీర తిలకం దిద్ది యుద్ధభూమికి సాగనంపుతున్నారు కొందరు మాతృమూర్తులు. కన్నవాళ్లని, కడుపునపుట్టిన వాళ్లని వదిలి దేశసేవ కోసం విధులకు హాజరవుతున్న ఆర్మీ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు. ఆ వివరాలు..నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గొరిట గ్రామంలో సుమారు 42 మంది ఆర్మీ జవాన్లున్నారు. వారితో పాటు మండలంలో మరో ఇరవై మంది జవాన్లు ఉన్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడతో.. గ్రామంలోని ఆర్మీ కుటుంబాల స్పందన తెలుసుకోగా అందరి నోటా ఒకే మాట 'దేశం కోసం దేనికైనా సిద్ధం' అంటున్నారు. వారి కుటుంబ సభ్యులు దేశ రక్షణలో ఉన్నారని గర్వంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు ప్రస్తుత పరిస్థితి మీద స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గొరిట గ్రామానికి చెందిన మతీన్ కుటుంబం ఇద్దరు ఆర్మీ జవాన్లు ఉన్నారు. అన్నాతమ్ముళ్లు.. ఆర్మీజవాన్లు నదీమోద్దీన్, సమీరోద్దీన్‌లు ఆర్మీ జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిపై మతీన్ స్పందిస్తూ.. ముష్కరులకు మద్దతిస్తూ.. ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పి తీరాల్సిందే. భారత్ పేరు వింటేనే భయపడేలా చేయాలి. మా అన్న, తమ్ముడు ఇద్దరు ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు మాకు తెలిజేస్తూనే ఉన్నారు. మమ్మల్ని కన్నవాళ్లకు నేను అండగా ఉంటే.. కోట్లాదిమంది భారతీయులకు రక్షణగా మా అన్న, తమ్ముడున్నారు అంటూ గర్వంగా చెప్పుకొచ్చాడు మతీన్.ఇక గొరిట గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆర్మీ జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా అతడి తల్లి మాట్లాడుతూ.. పహల్గాం దాడి అమానవీయం. ఇక ఏమాత్రం దయచూపకుండా ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిందే. దేశ రక్షణకోసమే నా కుమారుడు వెళ్లాడు. ఈ భూమ్మీద ఎవరి ప్రాణాలు శాశ్వతం కావు.. బతికి ఉన్నప్పుడు ఏంచేశామన్నదే ముఖ్యం.నా కొడుకు జమ్మూ కశ్మీర్‌లో జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. మనదేశంవైపు కన్నెత్తి చూసేవాడెవడైనా సరే వదిలిపెట్టకూడదు అని చెప్పుకొచ్చారు. వీరే కాదు గ్రామంలోని ఏ ఆర్మీ జవాను కుటుంబాన్ని కదిలించినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. మా పిల్లలు దేశ రక్షణ విధుల్లో ఉన్నారంటూ గర్వంగా చెబుతున్నారు. వీరి దేశభక్తికి ప్రతి ఒక్కరు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్రం పారా మిలిటరీ బలగాల సెలవులు రద్దు చేసిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో కొ్ట్ర,తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, వెల్దండ మండలం, కొ్ట్ర గ్రామానికి చెందిన అయిల మహేశ్‌గౌడ్ అనే జవాను సెలవులకు మధ్యలోనే విధులకు వెళ్లడానికి రెడీ అయ్యాడు.ఆర్మీలో నాయక్‌గా విధులు నిర్వహిస్తున్న మహేశ్‌గౌడ్ చైనా, పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతం అస్సాంలో కొంత కాలంగా పని చేస్తున్నారు. ఏప్రిల్ 19 నుంచి మే 19 వరకు నెల రోజుల పాటు సెలవులపై వచ్చారు.సెలవులు రద్దవ్వడంతో.. తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తూ.. తన బిడ్డలను హత్తుకున్న దృశ్యం అందరిని ఆకర్షిస్తుంది.

## శంషాబాద్ విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం

రంగారెడ్డి హైదరాబాద్ శంషాబాద్ అంతర్జా తీయ విమానాశ్రయంలో అధికా రు లు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో ఎయిర్పోర్టుకి భద్రత కల్పి స్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలి జెన్స్,ఎస్బీ పోలీ సుల సమన్వయంతో విమానాశ్ర యానికి భద్రత కల్పించారు. ఎయిర్పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవే క్షిస్తు న్నారు.ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికా రులు సూచించారు.పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికుల ను అధికా రులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా రు.శంషాబాద్ విమానాశ్రయం నుం చి జోధ్పూర్, శ్రీనగర్, అమృత్సర్, చండీగఢ్, రాజ్కోట్ వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. మరో వైపు శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్ర యంలో బాంబు పెట్టిన ట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్త మైన పోలీసు లు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్తో విమానాశ్రయం లో తనిఖీలు చేపట్టింది. ఈ ఘటన అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# కన్నుల పండుగగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభించిన ఎ. రేవంత్ రెడ్డి











హైదరాబాద్ మహానగరంలో కన్నుల పండుగగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దేశీయ ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళా ప్రదర్శనల మధ్య మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమైనట్టు ముఖ్యమంత్రి మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ కరతాల ధ్వనుల మధ్య ప్రకటించారు.

తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళల మేళవింపుతో మిస్ వరల్డ్ ప్రారంభం కాగా, 110 దేశాలకు చెందిన ప్రతినిధులు ర్యాంప్ పై ప్రదర్శనగా వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా త్రివర్ణ పతాకంతో కార్యక్రమానికి అదనపు ఆకర్షణగా నిలిచారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు అండగా, వారి ధైర్య సాహసాలకు నిర్వాహకులు సెల్యూట్ ప్రకటించారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా లంబాడా కళాకారులు డప్పు, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రపంచంలోనే ఒకటైన పురాతన కళగా నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పల్లెలు కోసం యాప్

హైదరాబాద్, మే 10, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా స్వచ్ఛ పల్లెలే లక్ష్యంగా సరికొత్త యాప్‌ను రూపొందించింది.తద్వా రా చెత్త సేకరణ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపనుంది. ఎన్ని చర్యలు చేపట్టినా పం చాయతీల్లో చెత్త సేకరణ సరిగా ఉండకపోవడం, డంపింగ్ యార్డులతో పంచాయతీల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పెంచే దిశలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కార్యాచరణను రూపొందించారు. దీంతో చెత్త సేకరణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్ ను రూపొందించారు. వారం, పది రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి రానున్నది.ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు పీఎస్ యాప్ అందింది. ఆ యాప్‌లో పంచాయతీ ల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారా న్ని పొందుపరుస్తున్నారు. ప్రతిరోజు కాలువలు, వీధులు, ఇన్ స్టిట్యూషన్లను శుభ్రపరి చే సమాచారం, ఫొటోలను చేరుస్తున్నారు.ఇప్పుడు అదే యాప్‌లో మరో ఆప్షన్‌ను ప్రభుత్వం చేర్చింది. ఆ ఆప్షన్ ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఎన్ని నివాసాల నుంచి చెత్త సేకరించారు. ఎంత మేర చెత్త పోగయ్యింది. అందులో తడి చెత్త, పొడి చెత్త ఎం త వంటి సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు అప్‌లోడ్ చేయనున్నారు.యాప్‌లో అప్‌లోడ్ చేసిన సమచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. సేకరించిన చెత్తను ఎక్కడో ఒక చోట డంప్ చేయకుండా చర్యలుతీసుకోనున్నారు. తడి చెత్తను 60 రోజులో ఎరువుగా మార్చాలి, కేజీ పొడి చెత్త 60 రోజుల్లో 150 గ్రాముల ఎరువుగా మారుతుంది.ప్లాస్టిక్, సీసాలు వంటి పొడి చెత్తను ప్లాస్టిక్ డిస్పోస్ కేంద్రాలకు తరలించడం లేక అమ్మేయడం చేస్తారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో డంప్ చేయకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఒక్కో వ్యక్తి కనీసం 100 గ్రాముల చెత్తను జనరేట్ చేస్తారని అంచనా.దానికనుగుణంగా ఆయా గ్రామాల్లో అంత మేర చెత్త సేకరణ జరగకపోతే పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేనట్టుగా గుర్తిస్తారు. అలాంటి సందర్భంలో పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేసి, చెత్త సేకరణ ప్రక్రియను మెరుగుపరిచేలా అధికారులు ఆదేశాలిస్తారు. యాప్ ద్వారా నిత్యం చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛదనం పెరుగనున్నది.

## కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు

నల్గొండ, మే 10, తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది.నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళ్లు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెళ్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది.సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు. అనంతరం బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో కల్లు తీసుకురాకూడదనే రూల్ ఏమైనా ఉందా..? కల్లును బస్సులో తీసుకుపోవడాన్ని ప్రభుత్వం నిషేదించిందా? తెలంగాణలోని దానిని బ్యాన్ చేశారా..? ఈ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని కొంతమంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఆ మహిళ యవ్వారం ఇప్పుడు కొత్త చర్చకు దారి తీసింది.ఇక రూల్స్ విషయానికొస్తే.. తెలంగాణలోని బస్సుల్లో కల్లు తీసుకెళ్లటం నిషేదం అంటూ స్పష్టమైన నిబంధనలు లేవు. సాధారణంగా ప్రయాణికులు తమ వ్యక్తిగత అవసరాల కోసం పరిమిత మోతాదులో తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండవచ్చు. అయితే ఎక్కువ మె?త్తంలో తరలించడం చట్టవిరుద్ధం కావచ్చు. వాణిజ్యపరమైన ఉద్దేశ్యంతో కల్లును తరలించటం పైనా నిషేదం ఉండొచ్చు. పరిమిత మోతాదులో కల్లును తీసుకెళ్లినా.. ప్యాకింగ్ సరిగా ఉండాలి, ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు. అలాగే కల్లును అనుమతించే విషయంలో ఆర్టీసీ అధికారుల తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎక్సైజ్ అధికారులు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.

## ఎకరం భూమి 95 లక్షలు

వరంగల్, మే 10,వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ ప్రాజెక్టు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ విమానాశ్రయానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి భూసేకరణ అతిపెద్ద అవరోధంగా నిలిచింది. అయితే.. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సత్యశారద నేతృత్వంలోని అధికారుల బృందం గత కొద్ది రోజులుగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులతో జరిపిన నిరంతర చర్చలు ఫలించాయి. ఎట్టకేలకు తమ భూములను విమానాశ్రయ అభివృద్ధికి ఇవ్వడానికి రైతులు సానుకూలంగా స్పందించడం శుభపరిణామం.వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో మామునూరు విమానాశ్రయం ఉండటంతో ఇక్కడి భూములకు మంచి విలువ ఉంది. అందుకే రైతులు తమకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిర్వాసిత గ్రామాలైన ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, సంగెం మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లిలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూముల వివరాల సర్వేను పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా.. భూముల హద్దులు గుర్తించడం.. వాటి యాజమాన్య హక్కులను నిర్ధారించడం వంటి పనులు జరిగాయివరంగల్ ఎయిర్‌పోర్టు ఆలస్యానికి కారణం వారే: కేంద్రమంత్రి రామ్మోహన్‌ప్రస్తుతం మామునూరు విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఆధీనంలో 696.14 ఎకరాల భూమి ఉంది. విమానాశ్రయాన్ని విస్తరించేందుకు అధికారులు అదనంగా 136 మంది రైతుల నుండి మరో 253 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కోసం గత సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసింది. భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి రాగానే విమానాశ్రయ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కేంద్ర విమానయాన శాఖ కూడా ఇప్పటికే రూ. 450 కోట్లు కేటాయించింది. భూసేకరణ పూర్తయిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేయగానే, ఏఏఐ విమానాశ్రయ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనుంది.నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు గతంలో చెల్లించిన పరిహారం మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. నిర్వాసితులకు జనరల్ అవార్డు ప్రకారం ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా కలెక్టర్‌కు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించి ఈ జనరల్ అవార్డుకు మరో 50 శాతం వరకు పెంచి ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఒకవేళ ఇది నిజమైతే.. నిర్వాసితులకు ఎకరాకు దాదాపు రూ. 95 లక్షల వరకు నష్టపరిహారం అందే అవకాశం ఉంది. ఒకవేళ ఇంత భారీ మొత్తం పరిహారం చెల్లిస్తే.. రాష్ట్రంలో ఇప్పటివరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే అవుతుంది.

## హరీష్ నోట... చంద్రబాబు మాట... టీడీపీ బాధ్యతలా

మెదక్, మే 10, ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్థవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది.2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది.

అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి. నందమూరి సుహాసిని, అరవింద్ కుమార్ గౌడ్.. ఇలా చాలామంది ప్రముఖుల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బి ఆర్ఎస్ కు చెందిన హరీష్ రావు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే పార్టీ మారతారని.. తెలుగుదేశం పార్టీ పగ్గాలు అందిస్తే తీసుకుంటారని తెలంగాణలో కొత్త టాక్ మొదలైంది. అందుకు తగ్గట్టుగానే హరీష్ రావు ఇటీవల చంద్రబాబును పొగుడుతున్నారు. చాలా వేదికల వద్ద చంద్రబాబు గొప్పతనం ప్రస్తావిస్తున్నారు. దీంతో హరీష్ రావు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయమని ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. తొలు త హరీష్ కుమార్ బిజెపిలోకి వెళ్తారని టాక్ నడిచింది. కానీ అక్కడకు వెళ్తే సాధారణ గౌరవం మాత్రమే దక్కుతుందని.. టిడిపిలోకి వెళ్తే నాయకత్వ బాధ్యతలు ఇస్తారని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ హరీష్ రావుకు ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. కనీసం ప్రాంగణంలో హరీష్ రావు ఫోటో కూడా ఏర్పాటు చేయలేదు. ఒకప్పుడు పార్టీలో ట్రబుల్ షూటర్ గా ఉంటూ.. కెసిఆర్ కు అండగా ఉండేవారు హరీష్ రావు. కానీ క్రమేపి కేటీఆర్ ప్రాముఖ్యత పెరుగుతోంది. మరోవైపు టిఆర్ఎస్ పరిస్థితి కూడా మెరుగుపడడం లేదు. వచ్చే ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఏపీలో పొత్తు వర్కౌట్ కావడంతో బిజెపి తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీతో జతకట్టే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో టిడిపిలో చేరితే రాష్ట్ర పగ్గాలు అందుకోవచ్చు. బిజెపితో కలిపి అధికారాన్ని పంచుకోవచ్చు. అందుకే హరీష్ రావు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు

నల్గొండ, మే 10, నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది.ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది.ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాం క్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది.పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్ గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది.మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు.అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది.మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది.కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యూసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి.మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెంటేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది. 4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి 2024వరకు 0.74టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం 3.72టీఎంసీలకు పడిపోయిందని పేర్కొంది. మూసీలో పూడిక తొలగింపు, పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే 2084నాటికి జలాశయ సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని హెచ్చరించింది.

# ముందుకు వస్తున్న పాక్ బలగాలు.. భారత్ కౌంటర్ అటాక్..

న్యూఢిల్లీ,, మే 10, (న్యూస్ పల్స్) పాకిస్థాన్ సైన్యం.. తన దళాలను సరిహద్దులకు తరలిస్తూనే ఉందని.. జరుగుతోన్న పరిణామాలు, ఉద్రిక్తతలకు ప్రతిస్పందనగా తాము కూడా నియంత్రణ విధానంలో స్పందించామని భారత ఆర్మీ తెలిపింది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఘర్షణలపై విదేశాంగశాఖ, మిలిటరీ అధికారులు శని?వరం నాడు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో విదేశాంగ శాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ, సైన్యానికి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్, ఆతర్వాత చోటు చేసుకున్న పరిణామాల గురించి వారు దేశ ప్రజలకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. "పాకిస్థాన్ ఆర్మీ నిరంతరంగా తన సైన్యాన్ని సరిహద్దు ప్రాంతాలకు తరలిస్తూనే ఉంది. పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. దాడులతో ఉద్రిక్తతలు పెంచుతోంది. వాటిని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది. అంతేకాక భారత సాయుధ దళాలు గుర్తించిన సైనిక లక్ష్యాలపై మాత్రమే ఖచ్చితమైన దాడి చేశాయి" అని తెలిపారు. అంతేకాక "పాకిస్థాన్ తన భూభాగం నుంచి అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్‌పైకి సాయుధ డ్రోన్‌లను ప్రయోగించింది.అయితే భారత సైన్యం వైమానిక రక్షణ వ్యవస్థలు.. వాటిని విజయవంతంగా అడ్డుకున్నాయని" తెలిపారు.అనంతరం సోఫియా ఖురేషీ మాట్లాడుతూ "పశ్చిమ సరిహద్దుల్లో పాకిస్థాన్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు,లాంగ్‌రేంజ్ ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాడి.. భారత మిలిటరీ స్థావరాలపై పాకిస్థాన్ దాడులకు పాల్పడుతోంది. భారత్ ఈ దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతుంది. అయితే 26 చోట్ల పాక్ ఆయుధాలు భారత గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, భఠిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి" అని వెల్లడించారు.అంతేకాక "శనివారం తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపూర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య" అని తెలిపారు. పాక్ చర్యలకు బదులుగా.. పాకిస్తాన్ మిస్సైల్స్‌ను భారత వాయుసేన తిప్పి కొట్టింది. పాక్ ఎయిర్‌బేస్‌లను గట్టిగా దెబ్బతీసింది. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం అని వెల్లడించారు.విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. సిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాకిస్థాన్ చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. దీంతోపాటు ఆదంపుర్‌లోని ఎస్-400, బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు కూడా పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దన్నారు. అంతేకాక పాకిస్తాన్ సామాన్య ప్రజలపై కూడా దాడులు చేస్తోందని.. వీటిల్లో ఒక అధికారి మరణించారని వెల్లడించారు.

# టపాసులు కాల్చితే జైలుకే...

హైదరాబాద్, మే 10, హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధించారు. పెళ్లిళ్లు, పండుగలు, షాపుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు.బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చితే జైలుకు పంపుతామని పోలీసులు స్పష్టం చేశారు.ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలో యుద్ధ వాతావరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించుకునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసంచా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి.దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుంది.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (నం. ఎచ్) సెక్షన్ 67 (సి) కింద ఆయనకు అప్పగించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టం ప్రకారం ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటే బాణాసంచాపై నిషేధం విధించే అధికారం పోలీసులకు ఉంటుంది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధాజ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారుఈ నిషేధం కేవలం బాణాసంచా కాల్చడంపై మాత్రమే కాకుండా, వాటి అమ్మకాలపై కూడా వర్తిస్తుంది. లైసెన్స్ ఉన్న బాణాసంచా దుకాణదారులు కూడా ఈ సమయంలో బాణాసంచా అమ్మకాలు జరపకూడదని పోలీసులు హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే వారి లైసెన్సులు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.హైదరాబాద్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వేడుకల్లో బాణాసంచా కాల్చకుండా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## లంచం తీసుకుంటూ దొరికిన ఎఈ

కరీంనగర్, మే 10 ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరగడం లేదనే భావన చాలా మందిలో ఉంది. నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు ఉన్నప్పటికీ.. కొందరు అవినీతికి పాల్పడటం వల్ల వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది.తాజాగా... రాజన్న సిరిసిల్ల నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లంచం తీసుకొని అతి తెలివి ప్రదర్శించాడు. లంచం తీసుకొని తప్పించుకునే ప్రయత్నం చేసినా అది బెడిసికొట్టింది. వివరాల్లోకి వెళితే హనుమకొండకు చెందిన ఒక కాంట్రాక్టర్ సిరిసిల్ల జిల్లాలో రూ.8 కోట్ల చెక్‌డ్యామ్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశాడు. అయితే పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం అమరేందర్‌రెడ్డి లంచం అడిగాడు. గతంలోనే రూ.4 లక్షలు లంచం తీసుకున్న ఈఈ.. మిగిలిన రూ.50 లక్షల బిల్లు కోసం మరో రూ.75 వేలు డిమాండ్ చేశాడు.అయితే, కథ ఇక్కడే ఊహించని మలుపు తిరిగింది. లంచం విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు అతడ్నిపట్టుకునేందుకు ఇంటికి వెళ్లారు. ఏసీబీ అధికారులు తన ఇంటికి వస్తున్నారని ముందే పసిగట్టిన అమరేందర్‌రెడ్డి లంచం డబ్బును దాచే ప్రయత్నం చేశాడు. అతి తెలివి ఆలోచనతో ఆ డబ్బును తన చిన్న కుమారుడి టీషర్ట్‌లో చుట్టి ఎవరికీ కనిపించకుండా ఇంటి వెనుక వైపు విసిరివేశాడు. ఆ తర్వాత అమాయకంగా ఏమీ ఎరగనట్టు నటించాడు. కానీ ఆ విషయాన్ని పసిగట్టిన ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాల్లో లంచం తీసుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. అమరేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు కరీంనగర్ అనిశా కోర్టులో హాజరుపరచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించింది. ఈ ఘటన అవినీతిపరులు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా.. చట్టం తన పని తాను చేస్తుందని మరోసారి నిరూపించింది.ఇటీవల ఓ పోలీస్ అధికారి కూడా అతి తెలివిగా లంచం డబ్బులు తీసుకునే ప్రయత్నం చేశాడు. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ వ్యాపారిని తప్పుడు కేసుతో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. టేబుల్ పక్కనున్న చెత్త డబ్బాలో డబ్బు వేయమని చెప్పగా.. బాధితుడు వెళ్లగానే లెక్కిస్తుండగా పట్టుబడ్డాడు. లంచం సొత్తు స్వాధీనం చేసుకుని ఎస్సైని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన పోలీసు శాఖలోని కొందరి అవినీతిని మరోసారి బయటపెట్టింది.

# రైతులకు చేదు ఇచ్చిన మామిడి

మహబూబ్ నగర్, మే 10, మధుర ఫలమైన మామిడి, రైతులకు చేదు ఫలాన్ని ఇచ్చింది. తలెత్తుకునేలా చేస్తుందనుకున్న ఫలరాజు వాళ్ల కుత్తుకలపై అప్పులకత్తిని తెచ్చిపెట్టింది. ఫిబ్రవరి నెలలోనే ప్రతికూల వాతావరణంతో పూత, పిందెలు రాలిపోగా, మిగిలిన కాయలు ఇప్పుడు వడగండ్ల వానతో నేలపాలయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 13,468 ఎకరాల్లో మామిడి తోటలు సాగు కాగా, అందులో 1200 ఎకరాలు ఈదురు గాలులు, వడగండ్లతో ధ్వంసమయ్యాయిఅధికారులు పెట్టుకున్న దిగుబడి అంచనాలు తలకిందులయ్యాయి. 40,404 టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుందనుకుంటే, 16,161 టన్నులే చేతికొచ్చాయి. రైతులు సుమారు రూ.85లక్షల ఆదాయాన్ని కోల్పోయారు. వచ్చిన కొద్దిపాటి మామిడి కాయలను అమ్ముకుందామంటే మార్కెట్ సౌకర్యం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా బంగినపల్లి, తోతాపురి, హిమాయత్, అల్ఫోన్సా, సువర్ణరేఖ, నీలం, దషేరి, రసాలు వంటి మామిడి రకాలు ఉత్పత్తి అవుతుంటాయితెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సగటున 43.8 టన్నుల మామిడి దిగుబడికి జిల్లా ఊతంగా నిలుస్తోంది. సాధారణంగా ఏటా మార్చిలో మొదలయ్యే మామిడి సీజన్ జూన్ వరకూ సాగుతుంది. అందులో ఏప్రిల్, మే నెలల్లో మామిడి మార్కెట్ కళకళలాడుతూ ఉండేది. అయితే ఈ సారి పరిస్థితి అలా లేదు. కాసిన కొద్దిపాటి కాయల్లో సగానికిపైగా వడగండ్ల వానతో నేలరాలిపోయాయి.ఎకరానికి 3.5 టన్నుల మామిడి దిగుబడి అంచనాకు 1.5 టన్నుల పంటే వచ్చింది. కొందరు రైతులు కాయలను చెట్లకే వదిలేశారు. జిల్లా నుంచి కొత్తపేట మార్కెట్ తో పాటు రంగారెడ్డి జిల్లా కోహెడ, వరంగల్, జగిత్యాల జిల్లా కోరుట్ల మార్కెట్లకు మామిడిని తరలిస్తుంటారు. అక్కడ మార్కెట్లో చాలా వరకూ అమ్ముడుపోగా, మిగిలిన సరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలకు ఎగుమతి అవుతుంది.ఇప్పటికే కొన్ని రకాలు కోతకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఏం చెయ్యలేకపోతున్నామని రై?తులు ఆవేదన చెందుతున్నారు. కొందరి తోటల్లో కాయలు దాదాపుగా పక్వానికి వచ్చి చెట్లకే పండిపోతున్నాయి. ?మామిడి తోటలను గుత్తకు తీసుకున్న సంతోషం సగం పంట వడగండ్లతో నాశనం కావడంతో ఆవిరైంది. ఇప్పుడు కరోనా కారణంగా పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయాం.ఎలా గట్టెక్కాలన్నది మాకు అర్థం కావడం లేదు.' అంటూ హుస్నాబాద్, అక్కన్నపట, కోహెడ మండలాల్లో తోటలను లీజుకు తీసుకున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ.50వేల చొప్పున పెట్టుబడి పెట్టినట్టు వారు చెబుతున్నా కొందరు రైతులు ఇంకా తమకు డబ్బులు ఇవ్వలేదంటున్నారుజిల్లాలో మామిడి రైతులు తమ పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి అనేక ఆటంకాలున్నాయి. మామిడిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన ప్రభుత్వ కోల్డ్ స్టోరేజీలు లేవు. ప్రయివేటు కోల్డ్ స్టోరేజీలు రెండు ఉన్నాయి. ఒకటి సిద్దిపేట, మరొకటి ములుగులో ఉంది. బడా కాంట్రాక్టర్లే వీటిని వినియోగిస్తున్నారు. మామిడి రైతులు, ఎగుమతిదారులు, ఇతర అనుబంధ ఉత్పత్తుల తయారీలో ఉన్న వేలాది మంది ఆందోళనలో ఉన్నారు.ఏం జరుగుతోందో తెలియక సతమతం అవుతున్నారు. ప్రభుత్వమే మామిడి దిగుబడిని కొనుగోలు చేసి అమ్మకాలు చేపట్టాలని ఎప్పటి నుంచో రై?తులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతున్న కమలాలు, యాపిల్స్ వంటి వాటి కొనుగోళ్లకు ఇక్కడి మార్కెట్లో ఆటంకాలు లేవని, ఇక్కడ పండిస్తున్న మామిడికి మార్కెట్ లేకపోవడం బాధకరమంటున్నారు.ప్రభుత్వాల ప్రకటనలకు చేతలకు పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి హరీశ్ రావు బెనిషాన్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని మామిడికాయలను కొనుగోలు చేస్తామని ప్రకటించారు.

నంగునూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ విషయాన్ని చెప్పారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తరుణంలో కోల్డ్ స్టోరేజీలు ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండపోవని చెబుతున్నారు. మామిడితో పచ్చళ్లు పెద్ద స్థాయిలో తయారుచేస్తూ ఉంటారు. ఏటా ఈ సీజన్‌లో పచ్చళ్లు తయారు చేసి, మిగిలిన కాలమంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మకాలు సాగించేవారు అనేకమంది ఈ జిల్లా గడ్డ మీద ఉన్నారు. ఆంధ్రులు పెంపొందించిన ఆవకాయతో అనుబంధం ఉండనే ఉన్నది. మామిడి తాంద్ర పరిశ్రమ కూడా జిల్లాలో అక్కడక్కడా మొదలవుతోంది. ఇక మామిడితో జామ్ వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఉన్నాయి.

# పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు: అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్, మే 10, భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది.కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపొర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉపయోగించినట్లు తెలిపారు.ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. పాక్ మాటిమాటికి మజాక్ చేస్తుందని.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదన్నారు. ఈ భూమ్మీదకు వచ్చాక.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలన్నారు.'అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి.' అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యనించారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు.మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

# నెల్లూరు ఎంఎస్ఎంఈ పార్క్‌కు సింధూర్ పేరు

నెల్లూరుమే 10 నెల్లూరు రూరల్ నియోజకవర్గం అమంచర్లలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాప చేశారు. ఈ పార్కుకు భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌గా నామకరణం చేశారు. సీఎం చంద్రబాబు సూచన మేరకే ఈ పేరు పెట్టినట్టు ఆయన చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడులకు భారత్‌లో బయపడేవాళ్లు ఎవరూ లేరని.. పాక్ దాడులను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. భారత మహిళల సిందూరాన్ని చేరిపేయడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బుద్ది చెప్పిందన్నారుభారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను యావత్ ప్రపంచం నిశితంగా పరిశీలిస్తోందని.ధర్మ పోరాటం చేస్తున్న భారత సైన్యానికి మోరల్ సపోర్ట్ కోసం ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.మరోవైపు రాష్ట్రంలో 60 ఎకరాల్లో ఈ ఓటిఇ పార్కు పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. భవిష్యత్‌లో దీన్ని మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఈ పార్కు ఏర్పాటుతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పదివేల మందికిపైగా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పార్కు భవిష్యత్ తరాలకు గుర్తుండేలా భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌గా నామకరణం చేసినట్టు ఆయన తెలిపారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకున్న వారికి 48 గంటల్లోనే అన్ని అనుమతులు వస్తాయని ఆయన అన్నారు.

## పాకిస్తాన్ ను ఆడేసకుంటున్న ఎంపీలు, ప్రజలు

లాహోర్, మే 10, (న్యూస్ పల్స్) పాకిస్తాన్ ప్రభుత్వంపై అక్కడి ప్రజల్లోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్లమెంట్ ఎంపీలు ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడుకుంటున్నారు. తాజాగా మహిళా ఎంపీ జరీన్ రియాజ్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె పాకిస్తాన్ పార్లమెంట్‌లో జరిగిన చర్చలో ఖ్వాజా ఆసిఫ్ చేతకాని తనాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గాం దాడి , "ఆపరేషన్ సింధూర్" సందర్భంలో పాకిస్తాన్ రక్షణ వైఫల్యాలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. జరీన్ రియాజ్ తన ప్రసంగంలో తీవ్రమైన స్వరంతో కఠిన సత్యాలు చెప్పారని సోషల్ మీడియాలో ప్రశంసలువస్తున్నాయి.పాకిస్తాన్ సైనిక సామర్థ్యం భారత్‌తో పోలిస్తే బలహీనంగా ఉందని, దీర్ఘకాల యుద్ధంలో పాకిస్తాన్‌కు విజయావకాశాలు తక్కువని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ సైన్యం బలహీనతలు, ఆర్థిక అస్థిరత, మరియు బలూచిస్తాన్ వంటి అంతర్గత సమస్యలను ఆమె లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఈ విషయాలు పాకిస్తాన్ పార్లమెంట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.విపక్ష పార్టీలకు చెందిన వారు పాకిస్తాన్ ప్రధానిని తప్పు పట్టడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. షహబాజ్ షరీఫ్.. మోదీపేరు ఎత్తడానికి భయపడుతున్నారని మండిపడుతున్నారు. పిరికి ప్రధాని అని విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ సైనికాధికారి అయిన ఎంపీ.. పాకిస్తాన్ ను దేవడే కాపాడాలని కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికే వైరల్ అయ్యాయి. ఓ వైపు ప్రభుత్వం సమర్థంగా వ్యవహరించలేకపోతోంది. ఉగ్రవాదులకు మద్దతుగా లేమని కూడా చెప్పలేకపోతున్నారు.

# పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 గంటల నుంచి పరీక్ష

ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండాలి, విద్యార్థులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

పాలిసెట్ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-10 (ప్రజా బలం ప్రతినిధి)**ఈ నెల 13 వ తేదీన పాలిసెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పాలిసెట్ నిర్వహణ పై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులకు జిల్లాలో ఈ నెల 13 వ తేదీన ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏడు కేంద్రాలు.. 2136 మంది విద్యార్థులు...

జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో సీ సీ కెమెరా తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సెస్, వైద్య అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా. రజిత, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, సెస్, ఆర్.టి.సి, మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ అల్లాదుర్గ్ మండల సమత సంఘం



**ప్రజాబలం మెదక్ నియోజకవర్గం రిపోర్టర్ మే 10**/అల్లాదుర్గ్ మండలం బాపు జగ్జీవన్ రామ్ సమిత సంఘం కమిటీ వేయడం జరిగింది సమత సంఘం మండల అధ్యక్షులుగా ఇటిక్యాల క్రాంతి ఉపాధ్యక్షులుగా తర్లపల్లి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రవి కోశాధికారి పాపయ్య సహాయ కార్యదర్శి బండ ప్రశాంత్ సోషల్ మీడియా ఇన్చార్జ్ లు కోదండమ్ సిద్ధు, బసన్న గారి రేవంత్ ఏకగ్రీవంగా మెదక్ జిల్లా అధ్యక్షులు మాసన్న గారి నాగరాజ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు ఇటిక్యాల క్రాంతి మాట్లాడుతూ ఈ సంఘం నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉంది. ఈ సంఘం ముందుకు సాగడానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నిష్పక్షపాతంగా పనిచేస్తానని తెలియజేయడం జరిగింది.

## లీడ్ క్యాప్ కు నిధులు కేటాయించి ఉత్పత్తులు ప్రారంభించాలి

-మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ మాదిగ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే,10**:లీడ్ క్యాప్ కు నిధులు కేటాయించి ఉత్పత్తులను ప్రారంభించాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలో పర్యటించడం జరిగింది. లిడ్ క్యాప్ సాధనకు మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చర్మకారుల అభివృద్ధి కోసం మందమర్రిలో 25 ఎకరాలలో లిడ్ క్యాప్ కోసం భూమిని కేటాయించడం జరిగిందన్నారు. కానీ అది కేటాయింపుగానే మిగిలిపోయింది తప్ప ఉత్పత్తులు ప్రారంభించలేకుండా పోయింది కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై చొరవ తీసుకొని నిధులలో తన వంతు 20 శాతం నిధులను వెంటనే కేటాయించి ఉత్పత్తులను ప్రారంభించి పరిసర ప్రాంత ప్రజలకు ఉపాధిని కల్పించాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తన వాటా 80 శాతం నిధులను కూడా కేటాయించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కేటాయించకపోవడం వలన ఈ లీడ్ క్యాప్ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల మరియు కబ్జాదారులు డేగ కన్ను వేసి సొంతం చేసుకోవాలని చూస్తున్నారన్నారు. పేదలైన చర్మకారులు లబ్ధి పొందే విధంగా పరిసర ప్రాంత ప్రజలకు ఉపాధి అందే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. లేనియెడల లిడ్ క్యాప్ ఉత్పత్తులు ప్రారంభించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు మాదిగ హక్కుల దండోరా ప్రజాస్వామ్య పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు పోతూరి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతె స్వామి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి అరికెళ్ల దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, బెల్లంపల్లి నియోజకవర్గ చేరికల కన్వీనర్ గోగర్ల శేఖర్, రాష్ట్ర నాయకులు కుశనపల్లి నారాయణ, జమ్మికుంట ఉపాధ్యక్షులు ఏ. కొమురయ్య, సంఘీ సంతోష్, ఏ కనకయ్య, వేల్పుల కిరణ్, మంతెన సుమన్, నందిపేట రవి, బచ్చలి రాజనర్సు, చిలుముల కుమార్, వేల్పుల బాపు, ఆసంపల్లి రాయమల్లు, సుద్దాల జనార్ధన్, శిలుముల రాజకుమార్, బత్తుల సరిత, బొడ్డు వినోద, తోకల నిరోష, ఖంపెల్లి లక్ష్మి, రత్నం సంపత్, మామిడిపల్లి ప్రకాష్, శివ, కొలుగురి పృధ్వీరాజ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం... యుద్ధ చర్యే

న్యూఢిల్లీ, మే 10, (న్యూస్ పల్స్) భారత్‌లో ఇకపై ఏ ఉగ్రవాద చర్య భారత్ లో జరిగినా అదియాక్ట్ ఆఫ్ వార్ కింద పరిగణించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రభుత్వ వర్గాలుచెబుతున్నాయి. వెంటనే దానిపై రియాక్ట్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అత్యున్న స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నర్సింహా కి వినతిపత్రం

## ఈసమియా బజార్ లోని సమస్యలు పరిష్కరించాలి



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారంనాడుఈసమియా బజార్ ప్రాంత ప్రజల తరపున అభినందనలు తెలియ చేస్తూ మా ప్రాంత సమస్యలను సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నర్సింహా కి వినతిపత్రం లో తెలియ చేసిన సమస్యలు. ఈ సందర్భంగా సీటీజెన్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ కమీటీ సభ్యులు ఇన్స్పెక్టర్ నర్సింహాని శాలువ కప్పి సన్మానించడం జరిగింది.

1.ద్విచక్ర వాహనాల దొంగతనాలు అరికట్టాలి.

2.సి సి కెమెరాలను ఉపయోగంలో వుండే విధంగా చర్యలు తీసుకోవాలి.

3.రాత్రులందు గస్తి ముమ్మురం చేయాలి.

4.ఫుడ్ కోర్ట్ ల మూలంగా బస్తీ ప్రజలకు కలుగుతున్న అసౌఖర్యం ను నీవారించాలి.

5.బస్తిలోకి వచ్చే బయటివ్యక్తుల వాహానాలను తనిఖీ చేపట్టాలి.

6.బస్తీ ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమం లను నిర్వహించాలని మనవి.

7.ఆసక్తి వున్న వారిని, పీస్ కమిటీ, మైత్రి కమిటీ సభ్యులు గా నియమిస్తూ మేము తెలియ చేసిన సమస్య లపైన పరిశీలన చేసి తగు చర్యలు చేపట్టాలని మనవి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొనవారు. ఎస్ ఐ మధు సుధన్ . దిలీప్ ఘనటే, బద్దం సతీష్ గౌడ్, నరేందర్, అశోక్, లోహిత్, గాలి గణేష్, గోవింద్ రాజ్, బద్రీనాథ్, మహేందర్, హరి, శివ,.




# వెంకటలక్ష్మి హత్య కేసు ఛేధించిన పోలీసులు

విశాఖపట్టణం, మే 10 మే.. 2వ తేదీ? భీమిలి పోలీస్ స్టేషన్ పరిధి.. తగరపువలస ? విజయనగరం రోడ్డు.. ఉదయాన్నే ఒకటే అలజడి..! రోడ్డుకి ఆనుకొని ఉన్న ఫార్చ్యూన్ లేఅవుట్లో.. సగం కాలిన మహిళ మృతదేహం. ముఖం గుర్తుపట్టలేనంతగా కాలిపోయింది. అటుగా వెళుతున్న మేకల కాపరికి మృతదేహం కనిపించింది.. స్థానికులకు సమాచారం అందించగానే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. ముఖం గుర్తుపట్టలేనంతగా ఉండడంతో.. ఒంటిపై ఉన్న వస్త్రాలు పింక్ కలర్ టాప్.. పింక్ కలర్ లెగ్గిన్, కాలికి మెట్టలు ఫోటోలను తీసి అన్ని పోలీస్ స్టేషన్లకు పంపించారు. పోలీసులు. మిస్సింగ్ కంప్లైంట్స్ పై ఆరా తీశారు. గంటలు గడుస్తున్న ఎటువంటి క్లూ లభించలేదు.. మృతురాలి కాల్ డేటాను విశ్లేషించారు పోలీసులు. దీంతో మృతురాలి ఆచూకీ లభించింది. మధురవాడ మాలిక వలస ప్రాంతానికి చెందిన వెంకటలక్ష్మిగా గుర్తించారు పోలీసులు. కూపీ లాగితే.. ఆ ముందు రోజు ఒక వ్యక్తితో వెళ్లినట్టు సీసీ కెమెరాలు ఆధారంగా గుర్తించగలిగారు పోలీసులు. వెరిఫై చేసేసరికి క్రాంతి కుమార్ యవ్వారం బయటపడింది. అయితే ఈ విషయం మృతురాలి కుటుంబ సభ్యులకు తెలియక తలడిల్లిపోయారు. నిందితుడని అదుపులోకి తీసుకొని విచారిస్తే అసలు విషయం బయటపడింది. విజయనగరం జిల్లా డెంకాడ కు చెందిన వెంకటలక్ష్మి.. పదేళ్ల క్రితం భర్త చనిపోయాడు. ఇద్దరు కొడుకులతో కలిసి వెంకటలక్ష్మి మధురవాడ మాలిక వలసలోని రాజీవ్ గృహాల బ్లాక్ నెంబర్ 121 లో ఎస్ ఎఫ్ 4 లో నివాసం ఉంటుంది. ఇద్దరు మగ పిల్లలు డిగ్రీ చదువుతూ ఉన్నారు. మరోవైపు ఒడిస్సాలోనే రాయగడ జిల్లా కాంపోమల్లిగాం కు చెందిన క్రాంతి కుమార్.. మొదటి భార్య ఉండగానే రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య, పిల్లలు తగరపువలసలో నివాసం ఉంటున్నారు. రెండో భార్యను నాలుగేళ్ల క్రితం రాజీవ్ గృహకల్పలో ఓ ఇంట్లో ఉంచాడు. ప్రస్తుతం హత్యకు గురైన వెంకటలక్ష్మి.. క్రాంతి కుమార్ రెండో భార్య ఇంటి పక్కనే నివాసం ఉంటుంది. ఈ క్రమంలో వెంకటలక్ష్మికి క్రాంతి కుమార్ కి మధ్య పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారితీసిందివెంకటలక్ష్మితో వివాహేతర సంబంధం విషయం రెండో భార్యకు తెలిసిపోవడంతో క్రాంతి కుమార్ తో ఆమె గొడవ పడింది. దీంతో అదే కాలనీలోనే మరో బ్లాక్ కు రెండో భార్యను షిఫ్ట్ చేశాడు క్రాంతికుమార్. మొదటి భార్యకు కూడా వెంకటలక్ష్మి వ్యవహారం తెలిసిపోయింది. ఇద్దరు భార్యలు క్రాంతి కుమార్ ను వెంకటలక్ష్మి వ్యవహారంలో నిలదీస్తున్నారు. మరోవైపు.. ఇద్దరు భార్యలు లాగానే తనకు మరొక ఇంట్లో పెట్టి.. నెలనెలా ఎంతో కొంత తనకు ఖర్చులకు ఇవ్వాలని ఒత్తిడి చేస్తోంది. తనతో ఎక్కువ సమయం కేటాయించాలని చెప్పడంతో ఇక ఇద్దరు భార్యలతో పాటు వెంకటలక్ష్మి ఒత్తిడి తట్టుకోలేకపోయాడు. అప్పటికే ఇద్దరు భార్యలతో గొడవలు జరుగుతుండడంతో.. వెంకటలక్ష్మిని ఎలాగైనా వదిలించుకోవాలని ప్లాన్ చేశాడు క్రాంతి కుమార్. పక్కా స్కెచ్ వేసుకున్నాడు. ఈనెల ఒకటో తేదీ రాత్రి ఎనిమిది గంటలకు వెంకటలక్ష్మి కాల్ చేశాడు క్రాంతికుమార్. సరదాగా షికారుకి వెళ్దామని చెప్పేసరికి ఆమె అతన్ని నమ్మేసింది. క్రాంతి కుమార్ కాల్ చేయడంతో ఫంక్షన్కు వెళ్లి వస్తానని ఇద్దరు కొడుకులకు చెప్పి బయటకు వెళ్ళింది వెంకటలక్ష్మి. ఇద్దరు ఒక చోట కలిసి బైక్ పై బయలుదేరారు. మధురవాడ నుంచి బయలుదేరి కైలాసగిరి ప్రాంతంలోని బీచ్ కు ఆనుకొని ఉన్న తేన్నేటి పార్కు వెళ్లారు. అక్కడ ఐస్ క్రీమ్ ను ఇప్పించాడు క్రాంతి కుమార్. ఇద్దరు కలిసి సరదాగా ఐస్ క్రీమ్ తిన్నారు. ఆ తర్వాత అక్కడ నుంచి బయలుదేరి క్రాంతి కుమార్ పెట్రోల్ బంకుకు ఆమె తీసుకెళ్లాడు. కొంత పెట్రోల్ బంక్ లో వేయించి మరికొంత తనతో తెచ్చుకున్న బాటిల్ లో పట్టాడు. అదేమని ప్రశ్నిస్తే.. తిరగడానికి పెట్రోల్ సరిపోదని.. దీంతోపాటు ఇంటిదగ్గర బైక్ పెడితే పెట్రోల్ చోరీ చేస్తున్నారని.. దాంతోపాటు ఉదయాన్నే డ్యూటీ కి వెళ్లడానికి ఇబ్బంది పడే బదులు ముందే పెట్రోల్ సిద్ధం చేసుకుంటే బెటర్ అని నమ్మించాడు. దీంతో వెంకటలక్ష్మికి ఎటువంటి అనుమానం కలగలేదు. పెట్రోల్ బంక్ నుంచి తిమ్మాపురం వైపు వెళ్లారు ఇద్దరు కలిసి. అక్కడ రామాద్రిపురం బీచ్ వద్దకు వెళ్లి నూడుల్స్ ఆర్డర్ చేసుకున్నారు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నూడుల్స్ తిన్నారు. అక్కడ నుంచి బయలుదేరి దాకా మరి రఘు కాలేజ్ రోడ్డులో.. టీ టైమ్ దగ్గర ఆగారు. క్రాంతి కుమార్ వెంకటలక్ష్మి ఇద్దరూ కాఫీ తాగారని అన్నారు సీపీ శంకబ్రత బాగ్చి..ఆ తర్వాత అర్ధరాత్రి సమయంలో.. శారీరకంగా కలుద్దామని ఆమెను నమ్మించి ఒప్పించాడు. ఫార్చ్యూన్ లేఅవుట్ లోనికి వెళ్దాం అన్నాడు. వాడి మాటల వెనుక మర్మాన్ని గుర్తించలేకపోయిన వెంకటలక్ష్మి సరేనని ఒప్పుకుంది. అక్కడకు వెళ్లాక చీకట్లో ఆమె చనువుగా ఉన్న సమయంలో తనతో తెచ్చుకున్న కత్తితో వెంకటలక్ష్మి గొంతు కోశాడు. దారుణంగా హత్య చేశాడు. ఆ తర్వాత ఆమె మెడలోని ఆభరణాలు, చెవి దిద్దులు తీసుకొని జేబులో వేసుకున్నాడు. ప్లాన్ ప్రకారం అప్పటికే తనతో పాటు బాటిల్ లో తెచ్చుకున్న పెట్రోల్ ను వెంకటలక్ష్మి ముఖంపై వేసి నిప్పు పెట్టాడు. అక్కడ నుంచి పారిపోయాడు క్రాంతి కుమార్. ఆ మర్నాడు సగం కాలిన మృతదేహం ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో సిపి బాగ్చి సీరియస్ గా దృష్టిసారించారు. ఏసిపి అప్పలరాజు, భీమిలి సిఐ తో పాటు నార్త్ ఏసిపి పరిధిలోని సీఐలను అలెర్ట్ చేశారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మృతదేహాన్ని మార్చురికి తరలించారు. ఘటనా స్థలంలో మృతురాలి శరీరంపై ఉన్న దుస్తులు వస్తువులు ఆనవాళ్లను సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దీంతో మృతురాలి ఆచూకీ లభ్యమయింది. వెంకటలక్ష్మి కాల్ డేటా ఆధారంగా నిందితుడు క్రాంతికుమార్ ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. విచారించేసరికి.. అసలు విషయాన్ని ఒప్పుకున్నాడు. 6 గంటల వ్యవధిలోనే.. కేసును చేదించి నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు సీపీ బాగ్చి. వెంకటలక్ష్మికి అత్యంత దారుణంగా హత్య చేసిన క్రాంతి కుమార్ పై.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు మృతురాలి కుటుంబ సభ్యులు. శిక్ష ఎలా ఉండాలంటే క్రాంతి కుమార్ లా ఆలోచించే వారికి వణుకు పుట్టేలా ఉండాలంటున్నారు మృతురాలి తండ్రి ఆదినారాయణ, కుటుంబ సభ్యులు..

# అమ్మ నీకు వందనం



**ప్రజాబలం హైదరాబాద్ ప్రతినిధి:**సృష్టిలో అమ్మకు మించిన దైవం లేదు. అమ్మం చేసిన త్యాగం, అమ్మ చూపే ప్రేమ మాటల్లో చెప్పలేనిది. డబ్బు లేని వాడు కాదు..అమ్మ ప్రేమ లేని వాడే పేద వాడు అంటారు..ఆ మాట అక్షరాల వాస్తవం.ఈ సంవత్సరం మే 12న మదర్స్ డే జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా మదర్స్ డే యొక్క ప్రాముఖ్యత మరియు మదర్స్ డే జరుపుకోవడానికి గల కారమేంటో, అమ్మ అనేది ఓ కమ్మని మాట. సృష్టిలో ప్రతి ప్రాణికి వరం అమ్మ. అమ్మ లేకపోతే సృష్టే లేదు. అమ్మ అనే మాటే ఇంత తియ్యగా ఉంటే ఇక అమ్మ ఎంత మధురమో కదా. ప్రపంచ మాతృదినోత్సవం (మే రెండో ఆదివారం) సందర్భంగా అమ్మకు వందనం చేస్తూ కొన్ని ప్రత్యేక విషయాలు తెలుసుకుందాం.

అందరినీ కనే శక్తి అమ్మకు మాత్రమే అని ఓ సినీ కవి అన్నట్లు అమ్మ ఓ వ్యక్తి కాదు ఓ శక్తి. లోకాన్ని నడిపించే అద్వితీయ శక్తి అమ్మ. కానీ అమ్మ ఏ రోజూ ఇది నేనే చేశాను నా గొప్పే అని ఎప్పుడూ చెప్పుకోదు. అందుకే అమ్మ అంటే త్యాగం అని కూడా అంటారు. గోరంతలు చేసి కొండంతలు చెప్పుకునే మనుషులున్న ఈ లోకంలో తన ప్రాణాలనే పణంగా పెట్టి బిడ్డకు జన్మనిస్తుంది తల్లి.

**తల్లికి బిడ్డే లోకం**

దాదాపు చావు అంచుల వరకు వెళ్లి బిడ్డను కన్న తల్లి ఆ మరుక్షణంలోనే బిడ్డ నవ్వు చూసి అన్నీ మర్చిపోతుంది. తన బిడ్డ నవ్వితే ఆనందం ఏడిస్తే విచారం. బిడ్డకు ఒక వయసు వచ్చే వరకూ తల్లికి బిడ్డే ప్రపంచం. తన కెరీర్ కాదు తన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని బిడ్డ కోసం త్యాగం చేసే గొప్ప గుణం తల్లికి తప్ప ఈ సృష్టిలో మరో ప్రాణికి ఉండదు.

**అమ్మకు థాంక్స్ చెప్పొద్దు**

మనకు సహాయం చేసిన వారికి మనం ఒక థాంక్స్ చెప్పేసి చేతులు దులుపుకుంటాం. మహా అయితే వారికి అవసరంలో అన్ని రకాలుగా ఆదుకుంటాం. కానీ అమ్మకు థాంక్స్ చెప్పారా ఎప్పుడైనా? అమ్మకు ఎప్పుడు థాంక్స్ చెప్పకూడదు. ఒక థాంక్స్?తో అమ్మ ఋణం తీరిపోదు. అమ్మకు థాంక్స్ చెబితే అమ్మ విలువను మనం తగ్గించినట్లే. అమ్మ మనది. మనలో భాగమే. మనకు మనం ఎప్పుడూ థాంక్స్ చెప్పుకోము కదా. అమ్మ కూడా అంతే.

**మదర్స్?డే ఎందుకు జరుపుకుంటారో తెలుసా!**

గ్రీస్‌లో 'రియా' అనే దేవతను 'మదర్ ఆఫ్ గాడ్స్'గా భావించి ఏడాదికోసారి నివాళి అర్పించేవారు.17వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో తల్లులకు గౌరవంగా 'మదరింగ్ సండే' పేరిట ఉత్సవాన్ని జరిపేవారు.1872లో జూలియవర్డ్ హొవే అనే మహిళ అమెరికాలో తొలిసారిగా ప్రపంచ శాంతికోసం మదర్స్‌డే నిర్వహించాలని ప్రతిపాదించింది. అన్న మేరీ జర్విస్ అనే మహిళ 'మదర్స్ ఫ్రెండ్‌షిప్ డే' జరిపించేందుకు ఎంతో కృషిచేసింది.మేరీ జర్విస్ మే 9వ తేదీ రెండవ ఆదివారం నాడు మరణించింది. ఆమె మరణానంతరం ఆమె కుమార్తె తన తల్లి జ్ఞాపకార్థం మిస్ జెర్విస్ మాతృదినోత్సవం కోసం విస్తృతంగా ప్రచారం చేసింది.1911 నుంచి అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లో మాతృ దినోత్సవం జరపడం మొదలైంది.1914 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్ ప్రతిఏటా మే రెండో ఆదివారం రోజు మాతృదినోత్సవం అధికారికంగా జరపాలని నిర్ణయించారు.కాలక్రమేణా ఇది ప్రపంచమంతా వ్యాపించింది.

**మరి అమ్మకు ఒక్క రోజు సరిపోతుందా!**

కచ్చితంగా లేదు. ఏదో మొక్కుబడిగా ఒక్కరోజు మాతృ దినోత్సవం పేరిట అమ్మకు గ్రీటింగ్ కార్డులు, కేకులు, పూలు కానుకలు ఇచ్చేస్తే సరిపోదు. మన జీవితంలోని ప్రతి క్షణం అమ్మకు అంకితం చేసినా కూడా సరిపోదు.

**అమ్మకు వందనం ఇలా చేద్దాం**

ఒక తల్లిగా, గురువుగా, మార్గదర్శిగా, చివరకు ఒక పెద్ద దిక్కుగా మన జీవితంలో అన్ని దశల్లో మనకు అండగా ఉండే అమ్మను దేవతలా పూజించవద్దు. ఎందుకంటే దేవత ప్రత్యక్షం కాదు కానీ అమ్మ ప్రత్యక్ష దైవం. అమ్మను మన మనసులో నిలుపుకుందాం. మన జీవితంలో, మన దినచర్యలో ఒక భాగంగా చేసుకుందాం. అమ్మ మనింట్లో ఉంటే మా అమ్మను నేను చూసుకుంటున్నాను అని పొరపాటున కూడా అనవద్దు. నా అదృష్టం మా అమ్మ దగ్గర నేను ఉన్నాను అని చెప్పడమే అమ్మ పట్ల మనం చూపించే నిజమైన కృతజ్ఞత.

**అమ్మ బాధ్యత, కాదు బంధం**

వృద్ధాప్యంలో ఉన్న అమ్మను బాధ్యత అనుకోవద్దు. ఒక పసిబిడ్డలా చూసుకొని ఆమె చరమాంకంలో హాయిగా గడిపేలా చేయాలి. అదే తల్లీబిడ్డల బంధానికి ఉన్న విలువ. మనం ఎన్ని సేవలు చేసినా ఎన్ని కానుకలు ఇచ్చిన తీరని ఋణం అమ్మది. లోకంలో తల్లి ప్రేమ లేక అలమటిస్తున్న అనాథలు ఎందరో ఉన్నారు. స్తోమత, సౌకర్యం ఉన్నవారు, పిల్లలు లేని వారు అలాంటి అనాథలకు తల్లి ప్రేమను అందించగలిగితే కన్నతల్లి ఋణం కొంతయినా తీరుతుంది. తల్లి ప్రేమ దైవత్వం. ఆ దైవత్వమును అందరికి పంచగలిగితే అది అమరత్వం అవుతుంది. అదే మన తల్లికి చేసే నిజమైన వందనం.

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లికి బోనాలు

## పలు రకాల విద్యుత్ దీపాలతో పోచమ్మ తల్లి దేవస్థానం అలంకరణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( మే 10 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలో గల పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి, ఆలయ ఉత్సవాలు అంగరంగ వైభవంగా, సాగుతున్నాయి, గురువారం నాడు ప్రారంభమైన ఉత్సవాలు, శుక్రవారం నాడు మహిళలు, భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో కోలాటాలు, ఆడుతూ గ్రామంలోని మహిళలు, నూతన వస్త్రాలు, ధరించి ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా, కాలినడకన తలపై బోనాలను ఎత్తుకొని, ఊరి పొలిమేరలో ఉన్న, శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వరకు దప్పు వాయిద్యాలతో చిన్న పెద్ద తేడా లేకుండా చిందులు వేస్తూ, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాబోయే ఖరీఫ్ సీజన్లో అమ్మవారి దయ దక్షిణాల వల్ల, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతన్నలు పచ్చని పంటలతో కళకళలాడాలని, అంతేకాకుండా ప్రతి రైతు కళ్ళలో సుఖ సంతోషాలు నిండాలని, అలాగే గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని వారు అమ్మవారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ యువజన సంఘాల నాయకులు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు, ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు, దీంతో బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది

## వరి ధాన్యం ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

# జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్









**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 10 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లి గ్రామంలోని శ్రీ శివరామకృష్ణ ట్రేడర్స్ రైస్ మిల్లును సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం లోడును తక్షణమే దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధన ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.అవసరమైతే హమాలీల సంఖ్య పెంచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వస్తున్న ధాన్యం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని లక్ష్మీపూర్- 1,లక్ష్మీపూర్- 2, పాతపల్లి, సూరారం, ఇటిక్యాల లలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ,ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు.

# మంచినీటి కనెక్షన్ కట్ చేసుకొంటున్న ప్రజలు







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 మే 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట శనివారం రోజున నెక్నంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్డు 1 మరియు 2 పరిసర ప్రాంత ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల సేకరణ సందర్భముగా: విద్యుత్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉందని పరిణామంగా పరికరాలన్నీ దెబ్బతింటున్నవని, పేరుకు మాత్రం వీధి దీపాలు ఉన్నా వెలగడం మాత్ర సున్నా అని స్థానికులు తెలిపారు. మొదలే ఎండాకాలం అందులో మంచినీటి సరఫరా నామ మాత్రమని, అందున వచ్చే బిల్లు మాత్రం తగ్గడం లేదని పరిష్కారంగా కొంతమంది ఉన్న కనెక్షన్ కాస్తా తీయించు కొంటున్నారు, కోర్టు మెట్లెక్కి కట్టిన రిజర్వాయర్ లను వాడుకోవడం చేతకాని జలమండలి అధికారుపై ఆగ్రహం వ్యక్తపరిచినారు. వేదికుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామని తెలియపరచారు. వీధులు శుభ్రపరచడం నామ మాత్రంగా కొనసాగిస్తున్నారని పలితంగా చెత్త ప్రోగై దోమల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామని వాపోయారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ రమణమూర్తిలు డిమాండ్ చేసినారు.

## డ్రగ్స్ కేసులో ఒమేగా సీఈవో చిగురుపాటి నమ్రత అరెస్ట్

హైదరాబాద్, మే 10 హైదరాబాద్ పోలీసులు శుక్రవారం ఓ డ్రగ్స్ రాకెట్ లో కీలక వ్యక్తుల్ని అరెస్టు చేశారు. ఒకరు ఓ యువతి..మరొకరు డ్రగ్స్ కొరియర్. పక్కా సమాచారంతో డ్రగ్స్ డెలివరీ తీసుకుంటున్నప్పుడు అరెస్టు చేశారు. ఆమె ఎవరో తెలుసుకుని పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. హైదరాబాద్ లో ఉన్న ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రి ఓమెగా హాస్పిటల్ యజమాని అయిన వైద్యుడి కుమార్తె నమ్రత చిగురుపాటి. ఆమె కూడా స్వయంగా డాక్టర్.ఓమెగా ఆస్పత్రి సీఈవోగా కూడా వ్యవహరిస్తున్నారు. పోలీసులు ఆమెను పట్టుకున్నప్పుడు ఐదు లక్షల రూపాయల విలువైన సరుకును డెలివరీ తీసుకుంటోంది. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. రిమాండ్ కు తరలించారు. కానీ ఆమె పరిస్థితి చూసి.. రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించాల్సి వచ్చింది. ముంబైలోని ఓ పబ్ లో ఆమెకు డ్రగ్స్ అలవాటు అయ్యాయి. డాక్టర్ నమ్రత ముంబై నుండి వాట్సాప్ ద్వారా వంశ్ థక్కర్‌ను సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ ఆర్డర్ చేశారు. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో బదిలీ చేసి, వంశ్ కింద పనిచేస్తున్న డెలివరీ ఏజెంట్ బాలకృష్ణ అలియాస్ రాంప్యార్ రామ్ ద్వారా హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను డెలివరీ చేశారు. సమాచారం అందడంతో రాయదుర్గం పోలీసులు 5:20 గంటల ప్రాంతంలో మాదకద్రవ్యాలను అందజేసేటప్పుడు నమ్రత ,బాలకృష్ణ ఇద్దరినీ అరెస్టు చేశారు, వారు 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# దుకాణ యజమానిపై కేసు నమోదు.







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 10 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన కిరాణా దుకాణం యజమాని అయిన చింతల శ్రీనివాస్ ఏవొజ్జల శ్రీనివాస్ అనే వ్యక్తి పై కాలం చెల్లిన శీతల పానీయాలు, తిను బంధారాలు అమ్ముతుండటంతో కేసు నమోదు చేయడం జరిగింది.ఈ నెల 9తారీకు రాత్రి నిందితుడు శ్రీనివాస్ తన దుకాణంలో పిర్యాది అయిన సామల సాయికిరణ్ అనే వ్యక్తి శీతల పానీయాలు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి పిల్లలకు తాగిపించాడు. అవి తాగిన పిల్లలు వాంతులు చేసుకోగా పిర్యాది కొనుగోలు చేసిన సీతాలపానియలు(మాజ) పై తయారు చేసిన తేదీ చూడగా అవి కాలం ముగిసినవని ఉండటంతో వెంటనే దుకాణ యజమానిని నిలదీసి పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. బాధితుని పిర్యాదు మేరకు ఫుడ్ సెఫ్టీ అధికారులకు సమాచారం అందించి కాలం చెల్లిన సీతాలపానియలను, తినుబండారాలు సేకరించి ల్యాబ్ కి పంపించి నిందితుడైన దుకాణ యజమాణి పై లక్షెట్టిపేట ఎస్సై జి సురేష్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## రాజన్న గోశాలకు సుల్తానాబాద్ ట్రాక్టర్ యూనియన్ చే పశుగ్రాసం వితరణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ రాజన్న గోశాలకు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కునుకుల రాముని పల్లె, మారుతి నగర్ కు చెందిన జానకిరామ్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు 45 ట్రాక్టర్ల వరిగడ్డిని భక్తి భావంతో వేములవాడ పట్టణం తిప్పాపూర్ లో గల రాజన్న గోశాల ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ కు అందజేశారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు, ఎస్సై శ్రీకాంత్ గౌడ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్రా స్వామి తండ్రి మల్లయ్య(45) అను నతడు గ్రామ వాట్సాప్ గ్రూప్ లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా మరియు శాంతి భద్రతల సమస్య సృష్టించే విధంగా చేసిన వ్యక్తిపై ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది, స్వామి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేయడం జరిగింది. ఇలా ఎవరైనా సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా చేసిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు లో ఎలాంటి కోతలు విధించవద్దు.

**లారీల సరఫరా ఆలస్యం వల్ల ధాన్యం తడిస్తే లారీల కాంట్రాక్టర్ దే బాధ్యత.**

**ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి.**

**రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**చందుర్తి, కోనరావుపేట మండలాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ.**







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం),** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే రైతుల ధాన్యంలో ఎలాంటి కోతలు విధించవద్దని రైస్ మిల్లర్లను కలెక్ట సందీప్ కుమార్ ఝ ఆదేశించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రం, మూడపల్లి, మర్రి గడ్డ, మల్యాల, కోనరావుపేట మండలం బావు సాయి పేట, గోవిందరావుపేట తండా, పట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉంది అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లారీ కాంట్రాక్టర్లు ప్రతి సెంటర్కు లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు అకాల వర్షాలకు తడవకుండా రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. సకాలంలో లారీల సరఫరా చేయకుండా జాప్యం వలన అకాల వర్షాలకు ధ్యానం తడిస్తే వాటికి సంబంధిత లారీల కాంట్రాక్టర్కు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన దాన్యంలో రైస్ మిల్లర్లు, ఎలాంటి కోతలు విధించకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని లేని యెడల వారిపై ఎస్మా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని మిల్లర్లను, లారీ కాంట్రాక్టర్లను కలెక్టర్ హెచ్చరించారు.

**రైతుల ఆందోళన చెందవద్దు.**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యాన్ని తరలించడానికి లారీల కొరత లేదని స్పష్టం చేశారు. వాహనాల గురించి రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఏపిఎంలు తన పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ శేషాద్రి, ఐకెపి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను వేములవాడ లో ఆవిష్కరించిన బిజెపి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రా పెల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులను సంఘటితం చేయడం లక్ష్యంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే హిందూ ఏక్తాయాత్రకు పెద్ద ఎత్తున కరీంనగర్ పట్టణానికి వేములవాడ నుంచి హిందువులు భారీ సంఖ్యలో బయలుదేరి యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో జరుగుతున్న దాడుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున కరీంనగర్ లో జరిగే హిందూ ఏక్తా యాత్రకు 22-05-2025 గురువారం రోజున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోలక్రిష్ణ, రేగుల మల్లికార్జున్, రేగుల రాజ్ కుమార్, వివేక్ రెడ్డి, కటుకం శ్రీను, అందం నరసయ్య, గుంటి కనకయ్య, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్లా కృష్ణ హరి, సగ్గు రాహుల్, నామాల శేఖర్, సాయి, రేవుల శ్రీకాంత్, రంజిత్ రెడ్డి, తడుక రాజు, బచ్చు వంశీ, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ బండా ప్రకాష్,మాజీ ఎమ్మెల్యే గండ్ర


శాయంపేట పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ బండా ప్రకాష్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తదితరులు కోరుకున్నారు.శనివారం శాయంపేట మండలం, కొప్పుల గ్రామంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ముదిరాజ్ సోదర సోదరీమణులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలు ప్రాంతాల్లో బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్ తో తనిఖీలు.

**సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ లను నమ్మవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్ని నమ్మాలి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.**





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారతదేశవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, నాంపల్లి దేవస్థానం, శ్రీ రాజరాజేశ్వర మీడ్ మానేరు డ్యాం, తో పాటుగా సిరిసిల్ల, వేములవాడ బస్టాండ్ లలో బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్ టీం తో తనిఖీలు చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్, మరియు ప్రత్యేక పోలీస్ బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికుడే, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడిన వెంటనే 100 నెంబర్ కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని, ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నరు.

సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూపులలో ఫార్వర్డ్ చేయవద్దని, పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్ని నమ్మాలన్నారు.

## ఖాదిరాబాద్ గ్రామంలో బోర్ వేయించడం జరిగింది





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే10 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలో గల ఖాదిరాబాద్,గ్రామంలో, రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం, ఈరోజు అంటే) మే 10 2025 ) శనివారం నాడు వట్టిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి ఆధ్వర్యంలో గ్రామంలోని రజక సంఘం దగ్గర, బోర్ వేయించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున భూగర్భ జలాలు అడుగంటిపోయి, మండలంలోని వివిధ గ్రామాలలో, త్రాగునీటికి ఇబ్బంది ఉన్నందున ఈ విషయమై మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తే, మంత్రి వెంటనే స్పందించి, ఖాదిరాబాద్ గ్రామానికి బోరు మంజూరు చేయడం జరిగిందని, బోర్ లో నీళ్లు కూడా బాగానే పడ్డాయని దీనివల్ల ప్రజలకు కొంతవరకు నీటి సమస్య తీరుతుందని, ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు సాకలి బుచ్చయ్య, సాకలి హనుమంతు, మానెయ్య, ఎల్లయ్య,యాదయ్య,శంకర్, సత్యనారాయణ ,పెంటయ్య, సుధాకర్,వట్టిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈశ్వరయ్య, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, ఈశ్వరయ్య, జంగం స్వామి, గాలయ్య, చేవెళ్ల శ్రీనివాస్, బేతాయ బిక్షపతి, రాజు,కాజా,సిద్ధప్ప ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు నియోజకవర్గంలో టీడీపీ కమిటీల నియామకం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 10:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం చెన్నూరు నియోజకవర్గం, మండల పట్టణ, మున్సిపాలిటీ డివిజన్ స్థాయి నాయకత్వాన్ని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో పరిశీలకులుగా వచ్చినటువంటి సంఘపు రాజు కమిటీలు నియమించినారు. మందమరి మండల అధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్, ఉపాధ్యక్షులు నాగు రంజిత్, జైపూర్ మండల అధ్యక్షులు నిమ్మ సురేష్, నిమ్మ మహేందర్, మందమరి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, ప్రధాన కార్యదర్శి కారం రాజు పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్కే జయ, ప్రధాన కార్యదర్శి జూపాక శ్యామల తదితరులు ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవ దిశగా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తను బలోపేతం చేసి సంఘటితమైతమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు బబ్బర భాగ్యలక్ష్మి, కోశాధికారి సామ కవిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ చర్లపల్లి రాజేష్, ఉద్నాల సత్యనారాయణ, కళావతి, రాణి, వరలక్ష్మి, రమ, శారద, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం. జిల్లా నీటిపారుదల శాఖ ఈ ఈ అమరేందర్ రెడ్డి.

## కరీంనగర్ నివాసంలో లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 60,000/- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు.

రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( ఈ ఈ ) గా విధులు నిర్వహిస్తున్న అమరేందర్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం ఆవునూరు - అగ్రహారం మధ్య నిర్మించిన చెక్ డ్యాం బిల్లుల విడుదల కోసం హనుమకొండ కు చెందిన సూరం రవీందర్ అనే కాంట్రాక్టర్ వద్ద లక్ష రూపాయల లంచం డిమాండ్ చేయగా, అంత ఇచ్చుకోలేనని సదరు కాంట్రాక్టర్ తెలపడంతో చివరకు75,000/- రూపాయలకు బేరం కుదిరింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యారణ్యపురి కాలనీలో తన ఇంట్లో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో సూరం రవీందర్ కాంట్రాక్టర్ వద్ద 60,000/- వేల రూపాయల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అమరేందర్ రెడ్డిని పట్టుకున్నారు.

8 కోట్ల రూపాయలతో నిర్మాణం జరిగిన చెక్ డ్యామ్ ను రెండు సంవత్సరముల క్రితం పని పూర్తి చేసి, ఒక సంవత్సరం క్రితం చెక్ డ్యామ్ నిర్మాణ బిల్లులు సూరం రవీందర్ కాంట్రాక్టర్కు చెల్లించుటకు, బిల్లులు మంజూరు చేయట నిమిత్తం గతంలోనే అమరేందర్ రెడ్డి 4,50,000/- తీసుకున్నాడని, మరో 50 లక్షల రూపాయల బిల్లులు కాంట్రాక్టర్ కు రావాల్సి ఉండగా అట్టి బిల్లుల మంజూరుకు ఒక లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అందులో భాగంగానే శుక్రవారం రాత్రి60 వేల రూపాయల లంచం ఇస్తుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నా రు.

# నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన రాజన్న ఆలయ ఈవో. వినోద్ రెడ్డి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తేదీ 11-05-2025 వైశాఖ శుద్ధ చతుర్దశి, ఆదివారం రోజున ఉదయం 10:30 కు వేములవాడ రాజన్న ఆలయ దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు గాని శనివారం రోజున రాజన్న ఆలయ ఉద్యోగులతో కలిసి నాంపల్లి గుట్టకు చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవముకు వచ్చు భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

నాంపల్లి గుట్ట యందు అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించబడునని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజేష్, డి ఈ మహిపాల్ రెడ్డి, ఏ ఈ రామ్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ది సిటిజన్స్ కౌన్సిల్ ద్వారా భారత త్రివిధ దళాలకు సంఘీభావం





**ఉరాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 10 మే 2025**గ్రవాద చర్యలు మొదలుపెట్టి పిరికి పంథలుగా పాకిస్తానీలు జమ్ము కాశ్మీర్లోని పహాల్గంలో అమాయకులపై చేసిన దాడికి ప్రతీచర్యగా మాత్రమే ఆపరేషన్ సింధూర్ పేరిట భారతదేశ త్రివిధ దళాలు పాకిస్తానులోని మూడు ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది శిబిరాల్లో దాక్కున్న టెర్రరిస్టులను పెద్ద సంఖ్యలో అంత మొందించిన భారత సైన్యానికి అభినందనలు తెలుపుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ సింధూర్ ను చేపట్టడం పట్ల భారతదేశ ప్రజలంతా గర్వపడు తున్నారనీ, ప్రపంచ దేశప్రజలు సంఘీభావం తెలుపుతూ, ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచి వేసేలా తీసుకొన్న సాహసోపేత నిర్ణయం ప్రపంచానికే దిక్సూచిగా నిలిచిందని తెలిపినారు, ఆత్మగౌరవ భారత్ ను, దుర్భేధ్య భారత్ కు హాని తలపెట్టాలని చూసే దుష్ట శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టేది లేదని, భారత జవాన్లు వారి అంతు చూస్తారని ఆపరేషన్ సింధూర్ ద్వారా మరోసారి నిరూపించడ మయినది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఏరివేతకు దిగిన భారత సైన్యానికి, ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్న భారత జవాన్లను చూసి పాకిస్తాన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని శాంతియుతంగా ఉండాలని లేదంటే భారతీయు లందరూ కలిసి దాడి చేస్తే పాకిస్తాన్ పూర్తిగా ఒక రోజులోనే నాశనం అవుతుందని తెలుపుతూ, ఉగ్రవాదుల మద్దతు దారులు కొంతమంది భారతదేశంలో ఉన్నారని, వారు ఉన్నపలంగా దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజల మద్దతుతో ది సిటిజన్స్ కౌన్సిల్ వారి ఆద్వర్యంలో మణికొండ చింతచెట్టు నుండి మొదలుకొని యోగా కూడలి వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించడ మైనదని సంస్థ కార్యదర్శి బొమ్ము ఊపెండర్నాథ్ రెడ్డి తెలియ జేసినారు.

# శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ రజతోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ మే 10:**మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ లో గల శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవ ఉత్సవాలను శుక్రవారం నుండి శనివారం వరకు అత్యంత వైభవంగ నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు దిలీప్ శుక్ల శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క 25 వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 9వ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని ప్రతిరోజు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనంతరం మహా అన్నప్రసాద్ వితరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనాటి ఆలయ రజిత ఉత్సవ వేడుకలకు హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జరిగిందని అలాగే స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు.



# అపరిచిత కాల్ తో నష్టపోయిన వ్యాపారి




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 10:**మందమర్రి పట్టణంలోని ఒక ట్రేడర్స్ ఓనర్ అపరిచిత కార్ ద్వారా తన ఖాతా నుండి 96,482 రూపాయల నగదు మొత్తంను నష్టపోయినట్లు మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం అపరిచితులు ట్రెడర్ కి ఫోన్ చేసి మాకు 25 రేకులు కావాలని గురువారం రోజున పంపాలన్నారు. మళ్ళీ గురువారం ఫోన్ చేసి రేకులు అమౌంట్ పంపుతామని వాట్సాప్ ద్వారా ఒక స్కానర్ పంపి ఒక రూపాయి పంపమన్నారు. పంపిన తర్వాత రెండు రూపాయలు వచ్చాయని ఇలాగే మీకు రేకుల అమౌంట్ మొత్తము వస్తాయని ఇది ఆర్మీ మిషన్ అని ఆర్మీ వాళ్ళ ద్వారా డబ్బులు వస్తాయని రెండు మూడు లింకులు పంపి వాటిని ఓపెన్ చేయమని చెప్పగా దానికి ట్రేడర్స్ ఓనర్ ఓపెన్ చేసిన తర్వాత ఎలాంటి డబ్బులు రిటన్ రాకపోవడంతో, తన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్టు మెసేజ్లు రావడంతో తాను సైబర్ క్రైమ్ మోసానికి గురైనట్టు ఆ వ్యాపారి గ్రహించి 1930 సైబర్ క్రైమ్ నెంబర్ కు ఫోన్ చేసి వెంటనే ఫిర్యాదు చేయగా ప్రాథమిక దర్యాప్తు అనంతరం ప్రకారం శనివారం కేసు నమోదు చేసినట్టు మందమరి ఎస్సై శివనీతి రాజశేఖర్ తెలిపారు.

# సిపిఐ 11వ మహాసభను జయప్రదం చేయండి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 10:**మందమర్రి పట్టణంలో ఈనెల 18 న భారత కమ్యూనిస్టు పార్టీ 11వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గొడపత్రులను విడుదల చేసారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ దున్నేవాడికే భూమిని అను నినాదంతో పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మందమర్రి ప్రాంతంలో నాడు దొరలను భూస్వాములను వారి అనుచరులు గుండాలు ప్రజలను కట్టు బానిసలుగా చేసి చిత్రహింసల గురి చేసినటువంటి సమయంలో కామ్రేడ్ వి. టీ అబ్రహం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి రాజేశం, బియ్యాల పద్మ, ఆంటోని దినేష్. ఆర్ జనార్ధన్, ఉప్పులేటి తిరుపతి, సుంకర శ్రీనివాస్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com